


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 14 పేజీలు





# అప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం

# ఇప్పుడు అభివృద్ధిలో ఆరాటం



- సుడా నిధులతో జిల్లాలో అభివృద్ధి పనులు
- అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలోని అక్రమాలను వెలుగులోకి తేవడంతో పాటు ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను వింటూ.. పోరాటం చేసిన ఆయన, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సుడా చైర్మన్‌గా ఎన్నికై అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నారు. 2లో

### భూసేకరణ ప్రక్రియను

# నెలాఖరులోపు పూర్తి చేయాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష




సూర్య కరీంనగర్ ప్రతినిధి

జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు (మిగతా 2లో)




### రాజన్న ఆలయంలో

# శరన్నవరాత్రి ఉత్సవాల శోభ



- శైలపుత్రి అలంకారంలో శ్రీ దేవీ అమ్మవారి దర్శనం

సూర్య, వేములవాడ 2లో

### నీటి ట్యాంకులో పడి

# ఇద్దరు చిన్నారుల మృతి

- కరీంనగర్‌లో విషాద సంఘటన



సూర్య కరీంనగర్

నీటి ట్యాంకులో పడి ఇద్దరు చిన్నారుల మృతి చెందిన సంఘటన కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ రోడ్డులో ఉన్న సత్యం సిమెంట్ పైపుల ఫ్యాక్టరీలో ఆదివారం దుర్ఘటన చోటుచేసుకుంది. బీహార్ రాష్ట్రానికి చెందిన కూలీ సహనీ బిట్టుకుమార్ కుటుంబం అక్కడే నివసిస్తూ పనులు చేస్తోంది. ఆయన కుమారులు సత్యం కుమార్ (4), ఆర్యన్ కుమార్ (2) ఫ్యాక్టరీ (మిగతా 2లో)

# అప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం

# ఇప్పుడు అభివృద్ధిలో ఆరాటం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గతంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను అవగాహన చేసుకున్న ఆయన, ఇప్పుడు అదే అనుభవంతో సుడా పరిధిలోని నిధులను విని యోగిస్తూ మౌలిక వసతుల పనులకు శ్రీకారం చుటట్టారు. రహదారుల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, కాలనీల్లో సౌకర్యాల కల్పన వంటి పలు పనులు వేగంగా జరుగుతున్నాయి. "ప్రజల అవసరాలు, సమస్యలు నాకు బాగా తెలుసు. గతంలో వాటి పరిష్కారం కోసం పోరాడాను. ఇప్పుడు ఆ సమస్యలు పరిష్కారం కావడానికి అభివృద్ధి పనులు చేయడం నా బాధ్యత" అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సుడా నిధులను పారదర్శకంగా వినియోగించి, ఒక్కొక్క ప్రాజెక్టు ప్రజలకు ఉపయోగపడేలా చేయడం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

### - నగరంలోని విస్తృత అభివృద్ధి పనులకు శ్రీకారం

కరీంనగర్ నగరంతో పాటు గ్రామీణ మండలాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో సుడా నిధుల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.

- 45వ డివిజన్ సాయినగర్ -రూ.10 లక్షల సీసీ రోడ్డు
- 22వ డివిజన్ సుభాష్ నగర్ - రూ.20 లక్షల డ్రైనేజీ
- 2వ డివిజన్ విద్యారణ్యపురి - రూ.15 లక్షల సీసీ రోడ్డు
- 44వ డివిజన్ శర్మనగర్, సాహేత్ నగర్ - రూ.20 లక్షల మురుగుకాల్వ, సీసీ రోడ్డు
- 35వ డివిజన్ శ్రీనగర్ కాలనీ - మహిళా సమాఖ్య భవనం
- గౌతమి నగర్ -రూ.10 లక్షల సీసీ రోడ్డు

### - గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి

కేవలం పట్టణానికే కాకుండా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపైనా ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు.

- గన్నేరువరం మండలం గుండ్లపల్లి క్రాస్ రోడ్డులో రూ.35 లక్షల వీధిదీపాలు (ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభం)
- కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో వరద సమస్యల పరిష్కారం కోసం రూ.20 లక్షల డ్రైనేజీ
- సప్తగిరి కాలనీలో - రూ.10 లక్షల కమ్యూనిటీ భవనం
- కిసాన్ నగర్ క్రిస్టియన్ శ్మశాన వాటికకు - రూ.10 లక్షల ప్రహరీ
- ఆరేపల్లి మెయిన్ రోడ్డులో మసీదు వద్ద - రూ.20 లక్షల ఎన్డీఎఫ్ నిధులతో డ్రైనేజీ ఇలా



ఎన్నో రకాల అభివృద్ధి పనులను సుడా ఛైర్మన్ గా బాధ్యతలను చేపట్టిన నుండి చేస్తున్నారు.

### - "చెప్పడం కాదు - చేసి చూపించడం ముఖ్యం"

ప్రతి డివిజన్, ప్రతి కాలనీలో సమాన అభివృద్ధి సాధించడమే తన ధ్యేయమని నరేందర్ రెడ్డి తెలిపారు. "అభివృద్ధి చేస్తామంటూ చెప్పడం సులభం, కానీ ఆచరణలో చేసి చూపించడమే ముఖ్యం. నేను అదే దిశగా ముందుకు సాగుతున్నాను" అని ఆయన అన్నారు. అప్పటివరకు పోరాటం చేసి ప్రజల సమస్యలను లేవనెత్తిన నరేందర్ రెడ్డి, ఇప్పుడు అభివృద్ధి పనుల ద్వారా వాటికి పరిష్కారం చూపుతుండటంతో స్థానిక ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.





# వైభవంగా ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

## - ఆకట్టుకున్న అమ్మవారల వేషధారణలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లి నవదర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం నుండి అమ్మవారి ఊరేగింపు కొనసాగింది. స్థానిక శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో భజనలు,హారతి, అనంతరం దుర్గ మాత విగ్రహాన్ని శోభయాత్రగా పట్టణ పుర వీధుల మీదుగా తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా కనక దుర్గ, సువర్ణ దుర్గ, వన దుర్గ లతో పాటు వివిధ సేవా సమితిల ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది. వేలాదిమంది భక్తులతో శోభయాత్ర కనుల పండుగ లాగా జరిగింది. ఉదయం ఆలయంలో ఏడవ తరగతి చదువుతున్న అమ్మాయి పేరాల కృష్ణిక రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆలయ నిర్వా కులు చిన్నారికి గణ సన్మానం జరిపారు. అమ్మ వారి వేష దారణ, పోతరాజుల విన్యాసాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, డప్పుల చప్పుల్లతో అమ్మవారి ఊరేగింపును భక్తులు ఆసక్తిగా తిలకిం చారు. మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లు ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.







# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని, ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకూడదని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డీఎఫ్ఓ బాలామణి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల శోభ

**సూర్య, వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమ వారం భక్తి శ్రద్ధలతో ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో పుణ్యావచనంతో కార్యక్రమాలు ప్రారంభమ య్యాయి. అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అభిషేకం, సతీసమేత పూజ, పరివార దేవతలకు అభిషేకాలు, గాయత్రి హవనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతేకాకుండా, సుహాసిని పూజ, గ్రామసేవలు కూడా ప్రారంభమయ్యాయి.భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది.

# నీటి ట్యాంకులో పడి ఇద్దరు చిన్నారుల మృతి

(మొదటి పేజి తరువాయి)

ప్రాంగణంలో ఆడుకుంటూ సిమెంట్ పైపులు క్యూర్ చేసే నీటి ట్యాంకులో జారిపడ్డారు.చిన్నవాడు ఆర్యన్ నీటిమీద తేలుతూ కనిపించడంతో తల్లి సుధాదేవి సహాయం కోసం అరిచారు. స్థానికులు పిల్లలను బయటికి తీశారు. అప్పటికే ఇద్దరూ అపస్మారక స్థితిలో ఉండగా, కడుపు మీద ఒత్తి కొంత నీరు బయటకు వచ్చినా, ఊపిరి ఆడకపోవడంతో వెంటనే కరీంనగర్ ఆదర్శ ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే ఇద్దరూ మరణించారని ధృవీకరించారు.సమాచారం అందుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, పిల్లల మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.ఈ సంఘటనతో బొమ్మకల్ ప్రాంతంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి

# దసరా బతుకమ్మ పండుగల సందర్భంగా దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**సూర్య, ఇల్లందకుంట**



దసరా బతుకమ్మ పండుగల సందర్భంలో చాలామంది తమ ఇళ్లకు తాళాలు వేసి గ్రామాలకు వెళ్లే అవకాశాలు ఉన్నందున ఆ సమయంలో చోరీలు జరగకుండా కరీంనగర్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. ఊరికి బయలుదేరే ముందు సమీప పోలీస్ స్టేషన్ లేదా బీట్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు.ఇరుగుపొరుగు వారి సహకారం పొందాలన్నారు. బంగారం నగదు వంటి విలువైన వస్తువులను బ్యాంకుల్లో భద్రపరచాలన్నారు. సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలను పంచుకోవద్దన్నారు. ఇంట్లో లైట్లు వెలిగించి ఉంచడం ద్వారా ఇల్లు ఖాళీగా లేదని భావించేలా చూడాలన్నారు. కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. నకిలీ ఆఫర్లు, సందేశాలను నమ్మవద్దన్నారు. అపరిచిత లింకులు, క్యూఆర్ కోడ్ లను క్లిక్ చేయవద్దన్నారు. సైబర్ మోసానికి గురైతే 24 గంటల్లో ఫిర్యాదు చేస్తే రికవరీ అవకాశాలు ఉంటాయన్నారు. అత్యవసర సహాయం కొరకు 1930 (సైబర్ నేరాల హెల్ప్ లైన్), 100/112 (అత్యవసర సేవలు), 8712670744 (కరీంనగర్ కంట్రోల్ రూమ్) లకు ఫోన్ చేసి సహాయం పొందగలరని కోరుచున్నారు.

# శ్రీ దేవీ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - అమ్మవారి సేవలో ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సోమవారం స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి రాగానే అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మలు ప్రభుత్వ విప్‌కు శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. నవరాత్రి సందర్భంగా మొదటి రోజు శ్రీ శైలపుత్రి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ వేములవాడ రాజన్న సన్నిధిలో దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరం వైభవంగా ప్రారంభం



అయ్యాయని, మొదటి రోజు అమ్మవారు శ్రీ శైలపుత్రి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారన్నారు.భక్తులు నియోజకవర్గ వ్యాప్తంగా అమ్మవారి ప్రతిమలు నెలకొల్పి ఘనంగా పూజలు చేస్తున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పూలనే పూజించే బతుకమ్మను పండుగ నిన్నటి రోజున ఘనంగా ప్రారంభమయ్యాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల సమక్షంలో రాజన్న ఆలయ అభివృద్ధికి పునాది రాయి వేసుకొని నేడు పనులు చేసుకున్నాం అని, 47 కోట్లతో రోడ్డు వెడల్పు,76 కోట్లతో ఆలయ అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి, శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారులను కలిసి రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పై వారి సలహాలు సూచనలు తీసుకున్నామన్నారు.త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్వామివారి విజయ యాత్ర ఉన్నందున వేములవాడ రాజన్న సన్నిధికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేశాం అని తెలిపారు.స్వామివారిని దర్శించి వారి ప్రవచనాలను మన ప్రాంత ప్రజలకు అందజేయాలని కోరడం జరిగిందన్నారు.ప్రజలందరికీ దేవి నవరాత్రి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయంలో హుండీ పగలగొట్టి నగదు చోరీ

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల కేంద్రంలో ఆటవీ ప్రాంతంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి హుండీని పగలగొట్టి భక్తులు సమర్పించిన నగదును చోరీ చేశారు. చోరీ విషయాన్ని సోమవారం ఉదయం పూజారి రాములు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## వేములవాడలో అరుదైన సంఘటన

**- 4 కిలోల బరువుతో శిశువు జననం**

**సూర్య వేములవాడ**



వేములవాడలో అసాధారణంగా బరువైన 4 కిలోల బరువున్న శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించింది. తులసి హాస్పిటల్ లో నమలిగుండుపల్లి గ్రామనికి చెందిన 25 ఏళ్ల నిహారిక మొదటి కాన్పులోనే నాలుగు కేజీల బాబుకు జన్మించిన శిశువు జననాన్ని 'అరుదైన కేసుగా అభివర్ణించారు. శిశువు జన్మించిన తులసి హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అనిత మాట్లాడుతూ "సోనోగ్రఫీ తర్వాత, రేడియాలజిస్టులు శిశువు బరువుగా ఉందని నిర్ధారించారు. మేము నాలుగు కిలోలు ఉండవచ్చని భావించి సి-సెక్షన్ కోసం సిద్ధం చేసామనీ, అయితే, తరువాత మేము సాధారణ ప్రసవానికి నిర్ణయించుకున్నామని తెలిపారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ...

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ప్రజావాణికి వచ్చిన టువంటి దరఖా స్తులను పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదన కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి 120 దరఖాస్తులను స్వీకరించారు.ఈ దరఖాస్తులను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు.అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 28, డీఆర్డీఓకు 27, హౌసింగ్ శాఖకు 16,ఎస్డీసీకి 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల,జిల్లా పంచాయతీ అధికారికి ఐదు చొప్పున,జిల్లా విద్యాధికారి,ఉపాధి కల్పన అధికారికి నాలుగు,ఎస్పీ ఆఫీస్ కు మూడు,ఏడీ ఎస్ఎల్ ఆర్ జిల్లా పౌర సరఫరాల అధికారి,అటవీ శాఖ,సెస్ లకు రెండు,జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా రవాణా శాఖకు,సీపీఓ,డీఏఓ,జిల్లా నీటి పారుదల శాఖ,ఎల్డీఎం,జీఎం ఇండస్ట్రీస్, ఎంపీడీవో తంగళ్ళపల్లికి ఒకటి చొప్పున దరఖాస్తులు స్వీకరించామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడన బతుకమ్మ ఆటలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల మండలంలో వాడవాడను సోమవారం బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తిరక్క రకాలైన పూలను తీసుకువచ్చి బతుకమ్మను పేర్చి తెలంగాణ బతుకమ్మ ఆటపాటలతో ఆడిపాడి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ ఆటపాటలు, తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ఈ పూల పండుగను మహిళలు జరుపుకోవడం జరుగుతుంది. బతుకమ్మ కోలాట వేడుకల్లో మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## తడగొండలో స్వస్థ్ నారి సాశక్త్ పరివార్ అభియాన్

**సూర్య బోయినపల్లి**



స్వస్థ్ నారి సాశక్త్ పరివార్ అభియాన్ కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించా లని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. దీనిలో భాగంగా సోమ వారం తడగొండ గ్రామపంచాయతీ వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి మహి ళలకు వివిధ పరీక్షలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, సైకాలజిస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ సతీష్ శారీరక సమస్యలు ఉన్నవారు, మానసిక మనసుకు సంబంధించిన సమస్యలపై వచ్చిన వారికి సలహాలు సూచనలు చేశారు.మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం, టెన్షన్ ఉండడం,కుటుంబ సమ స్యలు, ఆర్థిక ఒత్తిడులు, నిద్ర సమస్యలు వంటివాటిపై ఏవైనా సందేహాలు ఉన్నవారికి సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు వీధి దీపాల వితరణ

**సూర్య,ఇల్లంతకుంట**



కందికట్కూరు గ్రామానికి చెందిన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి శ్రీనివాస్ కందికట్కూర్ గ్రామానికి సుమారు 100 వీధి దీపాలను, 4 హెవీ లైట్లను గ్రామనికి వితరణగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ కు అందచేసింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నదే తన ఉద్దేశమని అన్నారు.గ్రామం మొదలయినా చోటు నుంచి మానేరు నది వరకు ఈ లైటింగ్ వ్యవస్థ ఉంటుందని అన్నారు.మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజలకు సేవ చేయడమే తన బాధ్యతగా భావిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్ గౌడ్, సీనియర్ నాయకులు రోషల్ గౌడ్, కాంగ్రెస్ నేతలు వెలిశాల శ్రీనివాస్, దొమ్మాటి భాగ్య, దేవవ్వ, లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే సదరం శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సిరిసిల్ల, వేములవాడ నందు మంగళవారం రోజున సదరం శిభిరమును నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సంబందిత వైద్యాధికారులు సూచించిన విధంగా ఈనెల 23న కంటిచూపు, 24న వినికిడి,25న ఆర్తో, 26న మానసిక శిబిరమును నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.ఇట్టి శిబిరానికి మండల అభివృద్ధి అధికారులు,కమీషనర్లు వారి పరిధిలోని వారికి సమాచారం అందేలా చూడాలని,సదరం శిభిరంకు హాజరగు దివ్యాంగులు సంబందిత పత్రాలను తీసుకొని ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కాగలరని వారు కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొమ్ము శంకర్ తల్లి కనకమ్మ, అలాగే ఇదే గ్రామానికి చెందిన యం.డి ఖదీర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సోమవారం రోజున పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య సింగిల్ విండో ఛైర్మన్ కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్ గ్రామ నాయకులు బాపు రావు,అంజి బాబు,సీనియర్ నాయకులు డప్పుల అశోక్, పెంటయ్య, ఏనుగుల శ్రీనివాస్, ఇర్లపల్లి రాజు, రమేష్ రావు,దుమ్మ అంజయ్య, ఇస్మాయిల్,మార్తా గంగాధర్, రాములు ఉన్నారు.

## నర్మాలలో వైద్య శిబిరం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో స్వస్థనారి సాశ క్త్ పరివార్ అభియాన్ లో భాగంగా పిహెచ్సి వైద్య బృందం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దంత సంరక్షణ, కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు చేసి రక్తహీనత గురించి మాతా శిశు సంరక్షణ బిపి షుగర్ క్యాన్సర్ సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సారా, కంటి వైద్య నిపుణులు డాక్టర్ నవనీత్, సిహెచ్ఓ రమేష్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం హేమలత, ఆశా కార్యకర్తలు రజిత, శారద తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 23 సెప్టెంబర్ 2025



క్రీడలతో

# వ్యక్తిత్వ నిర్మాణం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**సూర్య జగిత్యాల**

క్రీడలతో వ్యక్తిత్వ నిర్మాణం జరిగి నాయకత్వ లక్షణాలు పెరిగి, శారీరక ఆరోగ్యానికి బలాన్ని అందించడమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయనీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జాతీయ క్రీడా దినోత్స పురస్కరించుకొని శనివారం జగిత్యాల మినీ స్టేడియంలో జిల్లా క్రీడలు, యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడ పోటీల్లో క్రికెట్, బ్యాట్మెంటన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీస్ టీం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా క్రికెట్‌లో మొదటి బహుమతి సాధించిన టీం కెప్టెన్ వినోద్ రెడ్డి జట్టు సభ్యులను, బ్యాట్మెంటన్ పోటీలో విజేతగా నిలిచిన కానిస్టేబుల్ రాజేందర్‌ను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మన శారీరక ఆరోగ్యానికి బలాన్ని అందించడమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని అన్నారు. క్రీడలతో మనలో పోటీ భావన పెరుగుతుంది, సహచరులను ప్రోత్సహించే స్ఫూర్తి కూడా వస్తుంది. క్రీడల్లో ప్రతిభ చూపిన సిబ్బంది భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణించాలని అని అన్నారు. ఎస్పీని కలిసిన వారిలో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్ రెడ్డి, దినేష్, సుమన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల మీద చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులను సెప్టెంబర్ 21 నుండి అధికారికంగా ప్రకటిస్తే విద్యార్థులను మానసిక ఇబ్బందులు పెట్టే విధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో నడిపిస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ప్రైవేట్ పాఠశాలలు నడుస్తూ ఉన్నప్పటికీ మండల, జిల్లా విద్యాధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు.



ప్రైవేటు యాజమాన్యాల ఇష్ట రాజ్యంగా పాఠశాలలను నడిపిస్తున్న విద్యాధికారులే వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రైవేట్ పాఠశాలలకు వర్తించమని స్వయంగా యాజమాన్యాల అధికారులకు ఇవ్వాల్సిన ముడుపులు ఇచ్చామని ధైర్యంగా పాఠశాలలను ఉదయం 8 గంటల నుండి రాత్రి 8:30 గంటల వరకు నడిపిస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడిచే పాఠశాలలపై తప్పకుండా చర్యలు తీసుకునేంత వరకు ఏబీవీపీ కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ఇకనైనా అధికారులు విద్యార్థుల భవిష్యత్తు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులకు ఆదేశం**

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను తీసుకువచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా  చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డేలో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## మధ్యవర్తిత్వం ఒక మంచి ఆలోచన

**సూర్య మెట్‌పల్లి**



కోర్టుల్లో మధ్యవర్తిత్వ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఒక మంచి ఆలోచన అని మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అన్నారు.స్థానిక కోర్టులో ఏర్పాటు కానున్న మీడియాషన్ సెంటర్ కోసం ఇటీవల శిక్షణ పూర్తిచేసుకున్న న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్‌లకు ఈ సందర్భంగా వారు శాలువా కప్పి సన్మానం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ, రోజు రోజుకి కోర్టుల్లో పెరుగుతున్న పెండింగ్ కేసుల్ని పరిష్కరించడానికి మధ్యవర్తిత్వ కేంద్రాలు సత్ఫలితాలు ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అంగడి పురుషోత్తం ఉన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యలో విప్లవత్మాక మార్పులు

**- జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ సోమవారం రోజున అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు తమ బోధన పద్ధతులు మెరుగు పరుచుకోవాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచడంతోపాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రతి లెక్చరర్ కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు  కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై, క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందించుటకు ప్రభుత్వం పలు విప్లవాత్మమైన మార్పులు చేపట్టిందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి క్షీరాభిషేకం..

**సూర్య మెట్‌పల్లి**



దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని వాసవి దేవాలయంలో నిర్వహిస్తున్న వేడుకలలో మొదటి రోజు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పంచామృత అభిషేకం, అష్టోత్తర, శతనా మావాళి, కలశ పూజ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షుడు మైలారపు రాంబాబు, సంతోషిని, ఎల్మి రవి, జ్యోతి, చాడ సురేష్, పావని, చిట్టి మిల్లి శ్రీనివాస్ సురేఖ, జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి, లక్ష్మీ పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి అలయానికి సింహ వాహనం అందజేత

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విజయదశమి బ్రహ్మోత్సవాలకు స్వామివారి సేవ ఊరేగింపుకు ఉపయోగించే వాహనాల్లో భాగంగా ఒకటైన సింహ వాహనాన్ని మాజీ దేవాలయ కమిటీ అధ్యక్షుడు పట్నం నర్సయ్య కుమారుడు పట్నం నరేష్ - అనుజా దంపతులు సోమవారం సింహవాహాన్ని వెంకటేశ్వర స్వామి ఆలయానికి అందజేశారు. అర్చకులు మంత్ర రాజం శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ అధ్యక్షుడు పట్నం నర్సయ్య, మాలెపు రమేష్,కారం ఇద్రయ్య పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

**- అయ్యప్ప స్వామి కీ పంచామృత అభిషేకాలు**

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి ఆలయంలో అర్చకులు అశోక్ శర్మ, శుక్ల సాగర్ శర్మల ఆద్వర్యంలో అయ్యప్ప స్వామికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం, చెక్కరభిషేకం నిర్వహించి, అష్టోత్తర, నిత్య హారతులు, కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు తీర్ధ ప్రసాధ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రోజు ఇంటర్నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ చైర్మన్ అశోక్ భాటియా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనివర్సల్ గ్రూప్ కోరుట్ల వారి తరఫున ప్రభుత్వ దావఖానాలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. యూనివర్సల్ గ్రూప్ చైర్మన్ కోరుట్ల పడకంటి జగన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యము మరియు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి రాజేందర్, అల్లె ఆనంద్ సత్యనారాయణ, కరుణాకర్, రమేష్, అక్షయ, సుజితులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు జీవన్ రెడ్డి పరామర్శ

**సూర్య మెట్‌పల్లి**

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సొంత సోదరుడు కూన గంగాధర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా గోవర్ధన్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను సోమవారం వారి నివాసంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ సేల్ రాష్ట్ర  జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోదీన్ పాషా, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,శంకర్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ డి వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను ఆయన స్వీకరించారు.దుబ్బలపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని సర్వే నెంబర్ 8 గ్రామానికి దూరం కాకుండా సర్వే నెంబర్ 225లో గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయతీ రాజ్ ఇంజనీర్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకో



వాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన సంకేత్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పిచ్చి చెట్లను తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ పట్టణం జవహర్ నగర్ కు చెందిన కీర్తి సరిత తనకు దివ్యాంగుల కోటా క్రింద అటెండర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధీ సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గాయత్రి విద్యా నికేతన్‌లో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్, శ్రీ విరాజ్ హాస్పిటల్ పెద్దపల్లి, శరత్ మ్యాక్స్ విజన్ వైద్య బృందాలు ఉచిత మెగా శిబిరానికి హాజరైన దాదాపు 350 మందికి గుండెకు సంబంధించిన 2డీకో, ఈసీజీతో పాటు బీపీ, షుగర్, దంత పరీక్షలు, అధునాతన పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని విధినిర్వహణలో మానసిక ఒత్తిడితో పలు రకాల జబ్బులకు గురయ్యే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ రజినీ దేవి, పూదరి దత్తాగౌడ్, డా.రాజ్ కుమార్, డా.విష్ణు చంద్రిక, ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి ప్రతినిధి గజవెల్లి గణేష్, ప్రిన్సిపాల్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ఘనంగా అన్నప్రసాద వితరణ సేవ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన చేసిన అమ్మవారి మండపం వద్ద భక్తి భావంతో దాతలు ఐతం కుమార్, కురుమల్ల కుమార్, వేముల శ్రీనివాస్, బుస అజయ్, వరాల హరీష్, రెండ్ల కుమారస్వామిల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ పెద్దలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహాప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా యూత్ సభ్యులు మాట్లాడుతూ అన్నదానం అనేది అత్యున్నతమైన సేవా కార్యక్రమం. ప్రతి ఒక్కరికి ఆహారం అందించడం ద్వారా అమ్మవారి ఆశీర్వాదం లభిస్తుంది. ఇటువంటి సేవా కార్యక్రమాలు యూత్ ద్వారా భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ ప్రజలు, భక్తులు, సేవకులు విశేష సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, సుభాష్, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొలువుదీరిన దుర్గమ్మ...

### - బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు దర్శనం

**సూర్య జూలపల్లి**



మండలంలో కొలువుదీరిన దుర్గ మాత బాల త్రిపుర సుందరి అవతారంలో దర్శనం ఇచ్చారు. సోమవారం దుర్గా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.మండల కేంద్రంతో పాటు మండలంలోని పలుచోట్ల దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి శ్రీ గణపతి పూజ,విశేష పంచామృతాభిషేకం, కలశ స్థాపన, అంకురార్పణ, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విగ్రహ దాత కోడం చెన్నయ్య, పరమేశ్వర్ కుటుంబ సభ్యులను కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. శరన్నవరాత్రులకు తరలివచ్చిన భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు దేవసాని సూర్యనారాయణ కొండ రాంప్రసాద్, అందె శివప్రసాద్,రఘు,శివకృష్ణ, పాతకుల అనిల్,మద్దపల్లి శ్రీనివాస్,గీస సురేష్,వెంగళ శ్రీనివాస్,ముత్యాల విద్యాసాగర్, శంకరాచారి,వేముల వెంకటేశం,చింతమల్ల నాగరాజు, శివ, పాతకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత పై శ్రద్ధ వహించాలి

### - డిఆర్డిఓ కాళిందిని

**సూర్య-పెద్దపల్లి రూరల్**




గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిఆర్డిఓ కాళిందిని అధికారులను ఆదేశించారు. మండలంలోని గౌరెడ్డిపేట, హనుమంతుని పేట గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో డిఆర్డిఓ కాళిందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్-ఎస్, మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఆర్డిఓ మాట్లాడుతూ ఇంటి ఆవరణలో వార్డులలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. స్వచ్ఛత హి సేవ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల ఈ కేవైసీ, జాబ్ కార్డు ఆన్లైన్ వెరిఫికేషన్ తీరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్ బాబు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, అశోక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కవుల సంపుటి పుస్తకాల ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాద్‌లో కవుల సంపుటి పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవం నిర్వ హించారు. హిమయత్ నగర్‌లోని సిపిఐ ఆఫీస్‌లో గద్దర్ ఫౌండేషన్ వారి కార్యక్రమం యుద్ధ నౌక గద్దన్న పాలధార పాటల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఏడ బాయో ఏడబాయన్నా మన గద్దర్ అన్న అనే పాట వ్రాసినందుకు గాను పాలధార



పాటల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనగా 400 పేజీల పుస్తకాన్ని ప్రొఫెసర్ కాశ్మిం చేతుల మీదుగా పుస్తకాన్ని నూనె రాజేశం కవి రచయితకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న కొడుకు సూర్య, ప్రొఫెసర్ కోదండరాం, అల్లం నారాయణ,సామ మల్లారెడ్డి, కవులు, రచయితలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గామాత నవరాత్రి వేడుకలు ప్రారంభం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో దుర్గ మాత శరన్నవ రాత్రి వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయాల్లో, మంటపాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దుర్గా దేవత మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి, రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి, మూడవరోజు శ్రీ అన్నపూర్ణ దేవి, నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవి, అయిదవరోజు శ్రీ మహాలక్ష్మీదేవి, ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, ఏడవ రోజు శ్రీ మహా షిండే దేవి, ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ దేవి, తొమ్మిదవ రోజు శ్రీ దుర్గా దేవి, పదవరోజు శ్రీ మహిషాసుర మర్దినిగా, 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇస్తుందని అర్చక పూజారులు నిట్టూరి అంబరీష్ శర్మ తెలిపారు. అర్చక పూజారులు నిట్టూరి అంబరీష్ శర్మ, సతీష్ శర్మ,సుధీర్ శర్మ, మహేష్ శర్మ, వెంకటాచారి భాస్కర్ శర్మలు దుర్గామాతకు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. మహిళలు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### - బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం గ్రామాల్లో ప్రత్యేక అలంకరించి ముస్తాబు చేసిన మండపాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. మొదటి రోజు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణలతో అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

## నిలుస్తున్న వర్షపు నీరు...

### - విజృంభిస్తున్న రోగాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఇటీవల కురుస్తున్న వర్షానికి పట్టణంలోని పలు వార్డులలోనీ ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల లక్ష్మీ నగర్‌లో ఇండ్ల మధ్య ఖాళీ స్థలంలో చాలా రోజుల నుండి వర్షపు నీరు నిలువ ఉండటం,పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వల్ల దుర్గంధం తో పాటు దోమలు విజృంభిస్తున్నాయి. ఒకవైపు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతుండడంతో ఇలా నిలిచిన నీటిలో దోమలు గుడ్లు పెట్టడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడుతున్నామనీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## కంఫర్ట్ గ్రామర్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులు రంగు రంగుల పువ్వులతో, కోలాట నృత్యాలతో మన తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా అంగ రంగ వైభవంగా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వినయ్ కుమార్,సౌమ్య లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఆడపడుచులకు, సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అని కొనియాడారు. అదే విధంగా హిందూ బంధువులకు విజయ దశమి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.



### బతుకమ్మ విశిష్టతను చాటి చెప్పిన
# అల్ఫోర్స్ బతుకమ్మ మహోత్సవ్

**సూర్య, కరీంనగర్**

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి గొప్ప నిదర్శనమని, పండుగ ద్వారా సమాజంలో సుఖ సంతోషాలతో పాటు మహిళలకు సౌభాగ్యం సిద్ధిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.వారు వారి సతీమణి డాక్టర్ వి.వనజ నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ మైదానంలో వైభవంగా నిర్వహించినటువంటి "అల్ఫోర్స్ బతుకమ్మ మహోత్సవ్" వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైనారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో అందంగా ఏర్పాటు





చేసినటువంటి నవదుర్గ విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి బతుకమ్మకు పూజ చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ వైభవాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అని తెలుసుకోవడం ద్వారా తెలంగాణలో నెలకొన్నటు వంటి పరిస్థితులను చక్కగా అర్థం చేసుకుంటారని వారు చెప్పారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రకృతిని ఆరాధిస్తామని మరియు ప్రకృతిలో నెలకొన్నటువంటి పలు రుగ్మతలను తొలగించ డానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని,కృషి చేయాలని వారు సూచించారు.వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చడమే కాకుండా వారి యొక్క విషయాలను బతుకమ్మల ద్వారా దుర్గాదేవికి విన్నవించడం జరుగుతుందని వారు చెప్పారు.వేడుకల సందర్భంగా ప్రదర్శించినటు వంటి పలు నృత్యాలు, కోలాటలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా ఉండడమే కాకుండా బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పాయి.కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, శ్రేయోభిలాషులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తాడికల్‌లో లారీ ప్రమాదం

**- మహిళకు గాయాలు**

**సూర్య, శంకరపట్నం**



కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి పై శంకరపట్నం మండలం తాడికల్ వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎల్ల అరుణ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. హుజురాబాద్ నుంచి నూనె ప్యాకెట్ల లోడుతో వస్తున్న లారీని, కంకర లోడుతో వచ్చిన మరో లారీ ఢీకొట్టడంతో సమీపంలోని హోటల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ మహదేవ్, క్లీనర్ హాలిదాస్‌లకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. హోటల్ నిర్వాహకురాలు పద్మ లారీ వేగాన్ని గమనించి పరిగెత్తి ప్రమాదం నుంచి తప్పించుకుంది. ఈ సందర్భంగా సంఘటన స్థలాన్ని పోలీసులు శీధర్ రెడ్డి, ఆంజనేయులు పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం గాయపడిన మహిళను 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో హోటల్ ముందు భాగం దెబ్బతినడంతో పాటు స్థానికంగా కలకలం రేపింది.

## సంఘవికాసంతోనే దేశాభివృద్ధి

**- విశ్వ శాంతికి భారతీయ విలువలే ఆధారం**

**- ఆర్ఎస్ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ రమణాచారి**

**సూర్య, కరీంనగర్**




సంఘవికాసంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి అన్నారు. కరీంనగర్లోని స్థానిక శిశు మందిర్‌లో వారం రోజులపాటు జరుగుతున్న శిక్షావర్గ ప్రారంభ ఉపన్యాస కార్యక్రమంలో డాక్టర్ రమణాచారి మాట్లాడారు. దేశాన్ని మాతృభూమిగా ప్రేమించే స్వయంసేవకులలో అనుశాసనం, దేశభక్తి, సేవాభావం వంటి గుణాల నిర్మాణం ఆర్ఎస్ఎస్ శాఖలో నిర్మాణం జరుగుతుందని వివరించారు. 1925 నుండి సంఘ శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణము జరుగుతుందని ఆయన తెలిపారు. శరీరంలోని ప్రతి కణం శరీర ధారుధ్యానికి ఏ విధంగా పనిచేస్తాయో, దేశంలోని సామాన్య వ్యక్తులు కూడా దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. భారతదేశ పరమ వైభవం ద్వారానే విశ్వ కళ్యాణం, విశ్వశాంతి సాధ్యపడుతుందని చెప్పారు. శిక్షణకు వచ్చిన స్వయంసేవకులు గ్రామీణ క్షేత్రాలలో సంఘ శాఖల నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ సత్యనారాయణ, మల్లోజుల కిషన్ రావు, శిక్షణకు వచ్చిన స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పరీక్ష "అటెంప్ట్-2025" ప్రారంభం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జిల్లా వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో "అటెంప్ట్-2025" ప్రతిభ పరీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం,ప్రోత్సహించడం లక్ష్యమని తెలిపారు. SSC, CBSE 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షలో 634 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెండు రోజుల్లో ఫలితాలను ప్రకటించి, ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు,శిక్షణ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

**సూర్య, కరీంనగర్ టౌన్**



నగరం లోని 45వ డివిజన్‌లో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సమాజ సేవకుడు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి పాల్గొని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "పారిశుద్ధ కార్మికులు మన సమాజానికి వెన్నెముకల వంటి వారు. నగరమంతా శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు తమ జీవితాలను పణంగా పెట్టి సేవలందిస్తున్నారు. ఇలాంటి కార్మికులను గుర్తించి, గౌరవించడం ప్రతి పౌరుడి ధర్మం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి శ్రీకాంత్, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ముక్కెర సతీష్, ఉల్లెందుల అనిల్, గద్దం అంజన్, సయ్యద్ అంజాద్, సయ్యద్ రిజ్వాన్, మొహమ్మద్ యూసఫ్, మాజిద్, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో పరిశుద్ధ కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ రికవరీ...

**- యజమానికి అప్పగింత**

**సూర్య, కరీంనగర్**

జూన్ 15వ తేదీన జక్కుల సంపత్ తన మొబైల్ ఫోన్‌ను బొమ్మకల్‌లో పోగొట్టుకొని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ సాయంతో దానిని ట్రేస్ చేసి నిజామాబాద్‌లో ఉన్నట్టు గుర్తించారు.తదుపరి చర్యల అనంతరం



ఫోన్‌ను రికవరీ చేసి సోమవారం నాడు కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి సంబంధిత యజమాని సంపత్‌కి అప్పగించారు.ఈ రికవరీలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ

**సూర్య, కరీంనగర్**



పలు ఆరోగ్య సమస్యల విషయమై చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయార్థం సీఎం సహాయ నిధిని కొరకు మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆశ్రయించగా వారికి సీఎం రేవంత్ రెడ్డి నుండి మంజూరుకాగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యనారాయణ,వెంకటరమణ,బోనాల శ్రీనివాస్,ఇమ్రాన్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రముల పంపిణీ

**సూర్య, కరీంనగర్**



కొత్తపల్లి మండలం లోని బావుపేట గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రములను కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ AMC చైర్మన్ రెడ్డవేణి మధు,మాజీ ZP కో-ఆప్షన్ సభ్యులు ఎండి.షాబీర్ పాషా,మాజీ ఎంపీటీసీ సభ్యులు దావ కమల మనో హర్ గ్రామ పెద్దలు పెరుక లక్ష్మణరావు దూలం మధు సోమినేని కనకయ్య పెరుక జనార్దన్ దుర్గం శ్రీహరి భూస పరశురాములు గాలి పెల్లి రవీందర్ బొచ్చు కరుణాకర్ కటకం నర్సింగరావు పెద్ది వెంకన్న గ్రామ పెద్దలు యువకులు పాల్గొనటం జరిగింది.

## గోపాల్ రావు పేటలో "దుర్గాదేవి ప్రాణ ప్రతిష్ట"

**- మాల ధరించిన స్వాములు**

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో సోమవారం త్రిశక్తి సేవాసమితి విగ్నేశ్వర సౌండ్స్ డెకరేషన్ మారుతి టెంట్ హౌస్ సంయుక్త ఆధ్వర్యంలో దుర్గాదేవి 14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డింగరి రమణాచారి గుండి రాజేశ్వర్ శర్మ డింగరి రాకేష్ పూజారులచే పూజలు చేసిఅమ్మవారి ప్రాణ ప్రతిష్ట చేశారు. అనంతరం భవాని దీక్షలను స్వాములు మాలాధారణ ధరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భూమయ్య భూమయ్య రాములు అలువాల కరంచంద్ మాజీ ఎంపీటీసీలు ఎడవెల్లి నరేందర్ రెడ్డి ఎడవల్లి కరుణ శ్రీ పాపిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మల్లారెడ్డి మహేందర్ రెడ్డి నరసింహారెడ్డి అంజయ్య కొలిపాక కమలాకర్ మహిళలు ప్రజలు స్వాములు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా తమ పంటల వివరాలను నమోదు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ**

**సూర్య, ఇల్లందకుంట**



రైతులు తప్పనిసరిగా 2025-26 వానాకాలం పంటల వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి రైతులు తమ యొక్క పంట వివరాలను తమ క్లస్టర్ పరిధిలోని ఏఈఓకు తెలియజేసి పంటకు సంబంధించిన మద్దతు ధరను పొందగలరన్నారు. లేనియెడల తమ పంటను సిసిఐ గాని వరి కొనుగోలు సెంటర్లో అమ్ముకోవడానికి అవకాశం ఉండదన్నారు. రైతులు తమ పంట వివరాలు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ అక్టోబర్ 1అని తెలియజేశారు.

## ఘనంగా దేవి నవరాత్రోత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో ఘనంగా దేవి నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 9 రోజులు ఈ నవరాత్రోత్సవాలు నిర్వహిస్తారు. భక్తులు పూజలలో పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

## - మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సూర్య కరీంనగర్



తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి గ్రామ స్థాయి నుండి మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లోని వారి క్యాంపు కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంగుల కమలాకర్ సభ్యత్వం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు గంగుల కమలకర్ మాట్లాడుతూ.. తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచాలని అన్నారు. మారుమూల గ్రామంలో కూడా మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుక వెళ్లే దిశగా ముందుకు సాగలన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ...మున్నూరు కాపుల అందరిని సంఘటిత పరిచి ఒక తాటిపైకి తీసుకువెళ్లేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మున్నూరు కాపులందరు సభ్యత్వ నమోదును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగమూర్తి, కార్యదర్శి పూదరి తిరుపతి, సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్,నాయకులు మిడిదొడ్డి నవీన్, మున్నూరుకాపు కుల బాంధవులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీ దుర్గా భవానీ శరన్నవరాత్రులు

## - తొలి రోజు బ్రాహ్మీ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

సూర్య కరీంనగర్



కరీంనగర్ మండలం నగునూర్ లోని పరివార సమేత శ్రీదుర్గా భవానీ ఆలయంలో సోమవారం దుర్గాభవానీ శరన్నవరాత్రులు వైభవంగా ప్రారంభమైనాయి. తొలిరోజైనా సోమవారం దుర్గా భవానీ అమ్మవారు బ్రాహ్మీ అలంకరణలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. కలశస్థాపన, చతుషష్ఠ్యుపచార పూజ, చండీహోమం కన్యాసువాసినీ పూజలు జరిగాయి, భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. చండీహోమం నిర్వహించి అమ్మవారికి గంగా హారతులిచ్చారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, అన్నప్రసాద ట్రస్టు బ్యాధ్యులు పల్లెర్ల శ్రీనివాస్, రాచమల్ల ప్రసాద్, తొడుపునూరి వేణుగోపాల్, చీకటిమల్ల అశోక్‌కుమార్, రాచమల్ల శ్రీనివాస్, రమేష్, పడకంటి వినోద్, అంజనేయులు భక్తులు పాల్గొన్నారు.



# సామాజిక అవగాహన కార్యక్రమంలో పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు

సూర్య కరీంనగర్




స్థానిక కరీంనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు గత శనివారం నిర్వహించిన వ్యర్థాలపై అవగాహన కార్యక్రమాలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలుష్యాన్ని నివారించడం, సహజ వనరులను పరిరక్షించడం, నగరంలో వాతావరణ మార్పులను తగ్గించడం ద్వారా ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడటానికి వ్యర్థాల నిర్వహణ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన తీసుకురావడం ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం యొక్క ప్రధాన లక్ష్యాలు. పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమం ద్వారా వ్యర్థాల నిర్వహణలో ఆరు భాగాలుగా అంటే చెత్తను తగ్గించడం, మరమ్మతు చేయడం, పునర్వినియోగం చేయడం, రీసైకిల్ చేయడం, కుళ్ళిపోవడంపై కూడా దృష్టి సారించారు.శ్రీ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో, 9వ తరగతి విద్యార్థులు జి.అదితి, ఎస్.సాన్విక, మీహా ముబారక్, వి.అమోగ్ సాయి, ఎస్.జయకృష్ణ వ్యర్థాల నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి సామాజిక అవగాహనను తీసుకువచ్చారు. నగరంలో రైల్వేస్టేషన్, బస్ స్టేషన్, ఆసుపత్రి వంటి వివిధ ప్రదేశాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, హనుమంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని, నిఖితలు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు జిల్లా పద్మశాలి సంఘం నాయకుల వినతి

సూర్య కరీంనగర్



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఈనెల 27న పురస్కరించుకొని కరీంనగర్‌లోని బైపాస్ చౌరస్తా వద్దగల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం చుట్టు రైలింగ్ పూర్తిగా శిలమైనందున కొత్తగా ఏర్పాటు చేయాలని జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈనెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. విగ్రహంకు రంగులు వేసి చుట్టూ రైలింగ్‌తో ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా నాయకులు స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్‌లున్నారు.

# విద్యుత్ షాక్‌తో పంచాయతీ సిబ్బంది కి తీవ్ర గాయాలు

సూర్య, శంకరపట్నం



శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చలిగంటి సురేష్ సోమవారం విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లైట్లు వేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేయకపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. షాక్ తగిలి పడిపోవడంతో సురేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా గ్రామస్తుల సాయంతో పంచాయతీ కార్యదర్శి నర్సయ్య అతన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

# "ప్రజావాణి"కి 318 దరఖాస్తులు

సూర్య కరీంనగర్

"ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 318 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.



# ఆర్ట్స్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు

సూర్య కరీంనగర్



నగరంలోని స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి గంగాధర్ హాజరై తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయాన్ని ప్రతిబింబించే ప్రధాన పండుగ ప్రకృతిని మహిళా శక్తిని పుష్పాలను కేంద్రంగా చేసుకొని జరుపుకునే పండగని బతుకమ్మ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించడం జరిగినది. విద్యార్థులు, మహిళా అధ్యాపకులు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ పాటలతో,నృత్యాలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.సత్య వర్ధన్ రావు, సీనియర్ అధ్యాపకురాలు వి.ప్రమీల, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

సూర్య గంగాధర



గంగాధర మండలం మంగపేట గ్రామానికి చెందిన మృతుని అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆర్థిక సహాయం చేశాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లింగాల హరిప్రసాద్ అనారోగ్యం తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలియగానే తక్షణ సహాయం కోసం స్థానిక నాయకులతో 10వేల రూపాయలు సహాయం అందించనట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మానేరు డ్యామ్ బ్రిడ్జి రూటు మార్పు

## - అదనపు నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి జేపీసీ వినతి

సూర్య గన్నేరువరం



మానేరు డ్యామ్ పై నిర్మించబోయే బ్రిడ్జి విషయంలో రూటు మార్పు చేసి మైలారం లేదా యాస్వాడ మీదుగా నిర్మించాలని బ్రిడ్జి జేపీసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. మహా శక్తి ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా బండి సంజయ్ ని కలసిన సంపతి ఉదయ్‌కుమార్, బ్రిడ్జి కోసం ఇప్పటికే మంజూరైన రూ. 77 కోట్లకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ప్రజల మెజార్టీ అభిప్రాయం ప్రకారం రూటు మైలారం లేదా యాస్వాడ వైపు మార్చి, అదనపు నిధులు కేటాయించాలని కోరారు.సంపతి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ "బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ప్రజలు సంతోషంగా ఉన్నప్పటికీ, రూటు విషయంలో అసంతృప్తి ఉంది. ప్రజల అవసరాలను గుర్తించి రూటు మార్పు చేసి అదనపు నిధులు కేటాయిస్తే, ఈ ప్రాజెక్టు అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది" అని పేర్కొన్నారు.

# ఆలయాలకు శరన్నవరాత్రుల శోభ

సూర్య, వీణవంక



వీణవంక మండలంలోని గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలతో దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కుంకులమ్మ, కన్యకా పరమేశ్వరి అమ్మవారు, కండిగల అమ్మవారు, శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. సోమవారం నుండి గుడి వద్ద అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి మంత్రాన్ని జపించడం ద్వారా శారీరక ఆకర్షణ, తేజస్సు పెరుగుతాయని భక్తుల విశ్వాసం. సంపద, ఆర్థిక స్థిరత్వం, సమగ్ర శ్రేయస్సు కలుగుతాయని, భక్తి, విశ్వాసము, ఏకాగ్రతను పెంచి ఆధ్యాత్మిక అభ్యాసాలతో చిరత్వాన్ని అమ్మ అందిస్తుంది. వేకువజాము నుండి మహిళా భక్తులు ఆలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పంచాయతీ కార్యదర్శులకు పండుగ కష్టాలు

## - రెండేళ్ళుగా పెసల్లేవ్ - మల్టీ పర్పస్ కార్మికులకు జీతాల్లేవ్

## - ప్రశ్నిస్తే ఉద్యోగం ఉంటదో ఊడ్తదో - బతుకమ్మ ఎర్పాట్లకు నిధులు ఎట్లా..?

**సూర్య మల్లాపూర్**

గత రెండేళ్లుగా గ్రామపంచాయతీల నిర్వహణ, పండగలు, పలు కార్యక్రమాల కోసం అప్పులు చేయడంతో పాటుగా సొంత డబ్బులు వెచ్చించిన పంచాయతీ కార్యదర్శులకు ఈ ఏడాది బతుకమ్మ, దసరా పండుగ పూట కష్టాలు ఎదురయ్యాయి. బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు వీధిలైట్లు అమర్చడం, చెరువుల వద్ద మొరం పోసి చదును చేయడం, డీజే ఏర్పాట్లు వంటి పనులకు వేల నుండి మొదలు లక్ష వరకు ఖర్చువుతుంది. అయితే రెండేళ్లుగా గ్రామ పంచాయతీలకు నిధులు రాకపోవడంతో కార్యదర్శుల భుజాలపై అధిక భారం మోపినట్లైంది. ఇప్పటికే కోన్ని గ్రామాల్లో నెలలు తరబడి వీధి దీపాలు వెలగడం లేదు. వర్షాల కారణంగా అడుగడుగునా నీటి గుంతలు ఏర్పడ్డాయి. కోన్ని గ్రామాల్లో దాతల సాయంతో




వీధిదిపాలు వెలిగే పరిస్థితులు ఏర్పడడంతో ప్రజాపాలన పై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, చెత్త సేకరణ, డ్రైనేజీల నిర్వహణ, కాలుష్య నియంత్రణ వంటి అన్ని రకాల విధులను నిర్విరామంగా నిర్వర్తిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ లకు రెండు నెలలు గడుస్తున్న జీతాలు రాకపోవడంతో పండుగ పూట పస్తులు ఉండటమేనా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ఆర్థిక సమస్యల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన కూడ ప్రభుత్వానికి చెప్పుకోలిని స్థితిలో వున్నారు. మా గోడు వినే వారె లేరా..? నిధులు లేకుండా విధులు ఎలా..? అని అడగాలంటే ఉద్యోగం ఉంటదో ఊడ్తదో అన్న భయంతో కక్కలేక మింగలేక నానాతంటాలు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంతో ఘనంగా జరుపుకున్న బతుకమ్మ పండుగ ఈ ఏడాది ఆరంభంలోనే చిమ్మచీకట్లో బతుకమ్మ ఆడే పరిస్థితి ఏర్పడటంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు గ్రామపంచాయతిలకు నిధులు కేటాయించాలని కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్లు కోరుతున్నారు.

# మహిళల, ప్రజా భద్రత పోలీసుల బాధ్యత

## - బతుకమ్మ, దుర్గాదేవి శరన్నవరాత్రి వేడుకలకు కట్టుదిట్టమైన భద్రత

## - రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

**సూర్య-గోదావరిఖని:**

మహిళల, ప్రజా భద్రత పోలీసుల బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ లలో మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారిని ప్రతిష్టాపన చేసిన ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాయంత్రం సమయాల్లో బతుకమ్మ ఆట ఆడే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెట్టి, ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు, పోలీసులు



పెట్రోలింగ్ నిర్వహిస్తూ, విజిబుల్ గా ఉంటూ వెంటనే స్పందించి సాయం అందిస్తారని చెప్పారు. బతుకమ్మ పండుగ సంబరాల సమయంలో మహిళల, ప్రజల భద్రతను పర్యవేక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత, ప్రజలు సురక్షితంగా పండుగను ఆనందించేలా చూడటానికి పోలీస్ కృషి చేస్తుందని తెలిపారు. దుర్గాదేవి శరన్నవరాత్రి వేడుకలను రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా శాంతియుత వాతావర ణంలో నిర్వహించడం కోసం ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని సీపీ తెలిపారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. వేడుకల సమయంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే, కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు, ఎవరైనా ఇబ్బందులు కల్పిస్తారనే అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా డయాల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చేటువంటి తప్పుడు వార్తలు, వదంతులను నమ్మవద్దని, పండగ ఉత్సవాలను సురక్షితంగా జరుపుకోవడంలో పోలీసులకు ప్రజల సహకరించాలని కోరారు. పండుగ సెలవుల సందర్భంగా సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకు, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ ల ప్రజలు తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని చెప్పారు. అదేవిధంగా ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ ల సైబర్ వారియర్స్ తో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీ.జీ.సీ.ఎస్.బీ) వారు పంపించిన టీ షర్ట్ లను సైబర్ వారియర్స్ కు అందజేశారు.

# ప్రభుత్వ విప్ ' ఆది 'కృషితో రోడ్లకు మహర్దశ

## - 'హామ్' విధానంలో రోడ్ల నిర్మాణంకు ప్రభుత్వం పచ్చజెండా


## - తీరనున్న వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గంలోని పలు రోడ్లకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు రోడ్లను హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హేచ్‌ఏమ్) పథకం కింద రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇటీవల హామ్ విధానంలో రోడ్ల నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ కొరుట్ల ప్రధాన రహదారి వయా మర్రిపల్లి, మర్రిగడ్డ చందుర్తి రుద్ర%శీ%గి ,పోశాని పేట కథలపూర్ మిదిగా కొరుట్ల వరకు చందుర్తి మండల పరిధిలో చందుర్తి-మోత్కురావు పేట మధ్య 10 కిలోమీటర్లు, కొనరావుపేట మండల పరిధిలో మామిడిపల్లి నిజామాబాద్ గ్రామాల మధ్య 4.70 కిలోమీటర్లు, బావుసాయి పేట వెంట్రావుపేట గ్రామాల మధ్య 3.30 కిలోమీటర్లు,వట్టిమల్ల నిమ్మపల్లి గ్రామాల మధ్య 2.90 కిలోమీటర్ల, వేములవాడ బ్రాంచ్ రోడ్డు వయా చింతల్టన,వేములవాడ మున్సిపల్ వరకు 4.30 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. త్వరలోనే నిధులు మంజూరు కాబడి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.



# చిత్రం



### మహాత్మనగర్‌లో వీధిదీపాల పునరుద్ధరణ

తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో రెండు నెలలుగా వెలగని వీధిదీపాల సమస్యపై సూర్య దినపత్రికలో సోమవారం వచ్చిన కథనానికి గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. వెంటనే చర్యలు తీసుకుని దీపాలను పునరుద్ధరించారు. పండుగ సీజన్‌లో మళ్లీ వీధులు వెలిగిపోవడంతో గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.



### చెట్టు తొలగించి... జిమ్ వినియోగంలోకి...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రం నుండి నర్మాలకు వెళ్లే దారిలో జిమ్ పై చింత చెట్టు పడడంతో గ్రామపంచాయతీ అధికారులు సగం తొలగించి జిమ్ పరికరాలు పక్కన పడవేయడంతో.. ఆది వారం చెట్టు తొలగించి జిమ్‌ను వినియోగంలోకి తేవాలని సూర్య ప్రచురించగా ఈవో వినీల్ రెడ్డి చెట్టును తొలగించి జిమ్‌ను విని యోగంలోకి తీసుకొచ్చారు. సూర్య దినపత్రికకు మార్నింగ్ వాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో శ్రీ మహాదుర్గ అమ్మవారు

**సూర్య కరీంనగర్**



శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజయిన సోమవారం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ మహాదుర్గ అమ్మవారు. స్వస్తిపుణ్యాహవాచనం, మాతృక పూజ, అమ్మవార్లకు అభిషేక పూజలు నిర్వహించి వేద పండితులు నవరాత్రి పూజలు ప్రారంభించగా, శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారు, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. శ్రీ దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో అమ్మవారి దీక్షను కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వీకరించినారు.



# మాకూ ఒక స్టేడియం కావాలి

### - జగిత్యాలలో క్రీడా మైదానం ఏర్పాటుకు మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్నత స్థాయి నిర్మాణంతో ఒక స్టేడియం ను ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ రాష్ట్ర క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. సోమవారం హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో మంత్రిని కలిసిన ఎమ్మెల్యే క్రీడ మైదానం ఏర్పాటు కోరుతూ వినతి పత్రం అందించారు. జగిత్యాల పట్టణంలో వివేకానంద మినీ స్టేడియంలో మధ్యలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయటం వల్ల మైదానం చిన్నగా మారింది అని,జిల్లా స్థాయి క్రీడల సమయంలో ఇబ్బందిగా ఉందని,జగిత్యాల జిల్లా కు ఒక మైదానం ఏర్పాటు అవశ్యకం గా ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారి లో చల్గల్ వాలంతరి క్షేత్రం లో స్థలం ఉందని ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ కూడా మంజూరు అయినది అని,10 ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మించాలని కోరారు. ,జగిత్యాల రాయికల్ కోరుట్ల కథలాపూర్ ధర్మపురి ప్రాంతాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని,



జిల్లా స్థాయి క్రీడల సమయంలో జిల్లా కేంద్రానికి దగ్గర గా ఉండడం వల్ల రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. వాలంతరి కి ఛైర్మెన్ గా ముఖ్యమంత్రి ఉండగా, సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి గతంలోనే 10 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది అని మంత్రి శ్రీహరి కి తెలిపారు. మంత్రి స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు కు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

# రామలీల పేరుతోఎమ్మెల్యే అక్రమ వసూళ్లు

### - రసమయి బాలకిషన్ ఆరోపణ

**సూర్య తిమ్మాపూర్**

దసరా పండగ పేరుతో రామలీల నిర్వహణకు గాను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రూ.1.15 కోట్లు అక్రమంగా వసూలు చేశారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ వసూళ్లపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం బతుకమ్మ ఏర్పాట్లలో విఫలమైందని విమర్శించిన ఆయన, బతుకమ్మ విగ్రహాలకు రంగులు వేయకపోవడం, లైటింగ్ లేక మహిళలు సెల్‌ఫోన్ వెలుతురులో బతుకమ్మ ఆడటం దురదృష్టకరమన్నారు. రామలీల పేరుతో వసూలు చేసిన నిధులను ప్రతి గ్రామానికి రూ.లక్ష చొప్పున కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు.మానకొండూర్ మండలంలో క్వారీ వద్ద లారీ ఢీకొని మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి కాంట్రాక్టర్ ఇచ్చిన రూ.5 లక్షలు ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి ఇంకా అందలేదని ఆరోపిస్తూ, వెంటనే డబ్బులు అందించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంతో పాటు మం డలంలోని రామాజీపేట్, భూపతి పూర్, ఇటిక్యాల, మైతాపూర్, అల్లీ పూర్, ఆలూరు,తదితర గ్రామాల్లో నవ దుర్గ సేవ సమితి ఆధ్వర్యం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గ మాత ప్రతిష్ఠ మహోత్సవం లో భాగంగా రామాజీపేట లో ఒగ్గు కళాకారుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి గ్రామాల్లో మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారి ఎదుర్కోలు కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం గ్రామ పురోహితుల ఆధ్వర్యంలో దుర్గా మాత ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నవదుర్గ సేవ సమితి సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ అభివృద్ధికి 20 లక్షలు మంజూరు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎస్డిఎఫ్ నిధుల నుండి 20 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు హుజురాబాద్ హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, వైస్ చైర్మన్ బల్లు పున్నం చందర్ లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ నడిబొడ్డులో ఉన్న హనుమాన్ దేవాలయ అభివృద్ధి కోసం హుజురాబాద్ ఇంచార్జి ప్రణవ్ బాబు కోరిక మేరకు ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసిందని అన్నారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనులు చేపడతామని వారు తెలిపారు.



## పెన్షన్లు పెంచాలని ధర్నా... వినతి పత్రం

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫె స్టోలో వృద్ధులు, వికలాంగులు, వితంతులు, ఒంటరి మహిళా తో పాటు తదితర పెన్షన్లు పెంచు తామని ఇచ్చిన హామీ 22 నెలలు గడిచిన ఇవ్వకపోవడంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమ వారం రెడ్డిపల్లి పంచాయితీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. వెంటనే రాష్ట్ర ప్రభు త్వం అమలు చేయనట్లయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతమని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి వికలాం గుల సేవా కేంద్రం అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్పీఎస్, వి.హెచ్.పి.ఎస్ హుజురాబాద్, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జి వడ్డేపల్లి రమేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శంకరపట్నం ఇంచార్జి అంబాల మధు నయ్య, గట్టు సాయి తేజ, ఎండి. షాహిద్, గుంట్టి శంకరయ్య, కాంతాళ రాజిరెడ్డి, మాడ సుధాకర్ రెడ్డి, కట్ట సదానందం, గాండ్ల శేఖర్, అయ్యా గట్టు సమ్మయ్య, ఏలువాక దశరథం, అంబాల నాగయ్య, అంబాల సదయ్య, వడ్డేపల్లి తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి తోటి సంక్షేమ సేవా జిల్లా అధ్యక్షులుగా ప్రసన్నకుమార్

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన కురిసెంగ ప్రసన్ కుమార్ ను ఆదివాసి తోటి సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ అత్రం కమల్ మనోహర్ ప్రకటించారు.గత కొన్ని సంవత్సరాలుగా ప్రసన్నకుమార్ తోటి కుల హక్కుల కోసం చేస్తున్న ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన ను అధ్యక్షుడిగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఆదివాసులలోనే మొదటి తరంగా ఉన్న పి టి జి వారిని ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, జగిత్యాల జిల్లాకు ఐటిడిఏ అనుసంధానం చేయాలని, నకిలీ కుల సర్టిఫికెట్లు పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తోటి కులస్తులకు మౌలిక వసతులతో పాటు గృహ ఆదాయ సౌకర్యాలు కల్పన కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## దసరా సెలవుల్లో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య బీర్పూర్**

దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి ఇతర ఊళ్లకు వెళ్లే సందర్భాలు ఎక్కువ. ఈ సమయంలో చోరీలను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్ఐ రాజు వివరించారు. మీ ఇంటిపై నిఘా ఉంచమని మీ ఇరుగుపొరుగు వారికి చెప్పండి. వారి సెల్ ఫోన్ నంబర్లు మీ దగ్గర ఉంచుకోండి. మీ ఇంటికి సంబంధించిన ఏవైనా అనుమానాస్పద విషయాలు ఉంటే వెంటనే మీకు తెలియజేయమని చెప్పండి.బంగారం, డబ్బు జాగ్రత్త: మీరు ఊరెళ్లేటప్పుడు ఇంట్లో ఎక్కువ డబ్బు, బంగారం ఉంచకుండా వాటిని బ్యాంకు లాకర్‌లో భద్రపరచడం ఉత్తమం. బీరువా తాళాలను ఇంట్లో పెట్టకుండా మీతో తీసుకెళ్లండి.సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త: మీరు ఊరెళ్తున్నట్లు సోషల్ మీడియాలో, వాట్సాప్ స్టేటస్‌లలో పెట్టకండి. ఇది నేరగాళ్లకు మీ ఇల్లు ఖాళీగా ఉందని తెలియజేస్తుంది. లైట్లు వేసి ఉంచండి: ఇంటికి తాళం వేసినప్పుడు, ఇంట్లోని ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచడం మంచిది. అలాగే, తాళం బయటకు కనిపించకుండా డోర్ కర్టెన్ వేయండి. కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగత నాలను నివారించవచ్చు. ఈ విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు. ఉదయం పూట పేపర్లు, పూల మొక్కలు అమ్మేవారి రూపంలో లేదా రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచండి. అలాంటి అనుమానితుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సాధారణ అత్యవసర సమయంలో: డయల్ 100 చేయగలరు.

## పలువురికి ప్రశంసా పురస్కారాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి, వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో ప్రశంసా పురస్కారాలు పొందారు. హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన యాంసాని స్రవంతి, చాడ దేవేంద్రలకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విద్యారత్న పురస్కారం, పెద్దపాపయ్య పల్లికి చెందిన యాళ్ళ శిరీష కు రుద్రమదేవి శౌర్య పురస్కారం, ఇప్పలానర్సింగాపూర్ కి చెందిన గూడూరి చైతన్య రెడ్డి కి పుడమి పుత్ర పురస్కారం, కందుగుల గ్రామానికి చెందిన కొన్ని సమ్మిరెడ్డి కి కళారత్నా పురస్కారాలను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి, అధ్యక్షులు వైద్యుల మధుకర్, కార్యదర్శి, సాహిత్య అకాడమీ నామోజు బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు పట్ల సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



బీమా పాలసీలపై జీఎస్టిని తగ్గించడం పట్ల సోమ వారం హుజురాబాద్ పట ట ణంలోని ఎల్ఐసి కార్యా లయంలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో లియాఫీ అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మునిగాల సమ్మరావు, కోశాధికారి గంట సంపత్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ లు సిహెచ్ శ్రీధర్, గణేష్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సమ్మయ్య, ఉద్యోగ సంఘ నాయకులు రిషిత్ రెడ్డి, ప్రేమ్, కుమారస్వామి, డివో సుదర్శన్ రావు, ఆఫీస రాజయ్య, ఇంద్రసేనా రెడ్డి, పద్మజ, నాగేందర్, రెండ్ల సాంబశివ రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజమల్లు, శ్రీనివాస్, రాజేష్, శ్రీనివాస్, రాజేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలకు గుర్తింపుగా...నారగోని సతీష్ కు మథర్ థెరిస్సా అవార్డు

### - రవీంద్ర భారతిలో అవార్డు ప్రధానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో, వసుంధర విజ్ఞాన వికాస మండలి, వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్ఫూర్తి పురస్కారాల్లో భాగంగా సోమవారం రవీంద్ర భారతీలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ కి సామాజిక రంగం లో తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా మదర్ థెరిస్సా జాతీయ సేవ అవార్డుని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖా సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, నామోజు బాలచారీ సాహిత్య అకాడమీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, అధ్యక్షుడు మధుకర్ వైద్యుల అందించారు.

# రోడ్డు పై వరి ధాన్యం పోసేందుకు సంచులతో ముందస్తు బుకింగ్

## - ప్రాణాలు పోతున్న లెక్క చేయని వైనం - పట్టించుకోని అధికారులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం ఆరబెట్టేందుకు ముందస్తుగా రైతులు రోడ్లపై సంచులు వేసి స్థలాలను ఆపుకుంటున్నారు. మరికొన్ని రోజుల్లో వరి కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉండడంతో ముందస్తుగానే మండలంలోని నర్సింగాపూర్, వల్భాపూర్, కనపర్తి, బేతిగల్ గ్రామాల రైతులు రహదారులపై సంచులు వేసుకొని స్థలాలను ఆక్రమించుకున్నారు. గతంలో రహదారి పై పలు



ప్రమాదాలతో మరణాలు కూడా సంభవించడంతో మరలా ఇప్పుడు ఏమవుతోందని వాహనదారులు భయపడుతున్నారు. ముందస్తుగా పోలీస్ సిబ్బంది కానీ ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ రోడ్డుపై ధాన్యం పోయకుండా చూసుకోవాలని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి, పోలీస్, గ్రామపంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే దీనిపై స్పందించి రోడ్డుపై వడ్లు పారబోయకుండా రైతులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**- జీఎస్టీ తగ్గింపు పట్ల బిజెపి నేతల హర్షం**

**సూర్య, జమ్మికుంట**

దసరా పండుగ కానుకగా జీఎస్టీ తగ్గింపు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు అన్నారు, జీఎస్టీ స్లాబ్ 28% నుంచి 18% తగ్గింపు నిర్ణయం వల్ల మధ్యతరగతి ప్రజలందరికీ మేలు జరుగుతుందని, ఎలక్ట్రానిక్ పరికరాలపై తగ్గింపు, టూ వీలర్ పై గరిష్ఠంగా 15000 రూపాయలు, కార్ల ధరల పై లక్షా నుండి నాలుగు లక్షల వరకు తగ్గింపు వల్ల మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరుతుందని,అన్నారు అలాగే స్లాబ్ 12% నుండి 5% తగ్గింపు వల్ల ఇంట్లోకి వాడే నిత్యావసర ధరలు తగ్గనున్నాయని, 5% ఉన్న స్లాబ్ మొత్తం మినహాయింపు ఇవ్వడం వల్ల అత్యవసర మందుల ధరలు, రోజు వాడే బిపి, షుగర్ మందుల ధరలు తగ్గనున్నాయి అని తెలిపారు, మోడీ దేశంలోని ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జీఎస్టీ పై తప్పుడు ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని, ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలకు మేలు జరిగే సూచనలు చేయాలని హితవు పలికారు, ఈకార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు అప్పం మధు యాదవ్, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, బల్మూరి రాజేష్, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్, ఎమనగండ్ల రామస్వామి, గట్టు రాకేష్, ఆకుల పోచయ్య, ఆకుల తిరుపతి, మ్యాదరి శంకర్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంటలో టీబి ఛాంపియన్ ట్రైనింగ్

**సూర్య, జమ్మికుంట**

వావిలాల, ఇల్లందకుంట,చల్లూరు పీహెచ్ సి ల వైద్యాధికారుల ఆధ్వర్యంలో జమ్మికుంట వర్తక సంఘం భవనంలో టీబి చాంపియన్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఉప వైద్యాధికారి చందు, ఇల్లందుకుంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసిదాస్, మరియు రోసోర్స్ పర్సన్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహనరెడ్డి హాజరయ్యారు. చందు మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని సూచించారు ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ భారత ప్రధాని ఆదేశాల మేరకు 2025నాటికి మన దేశంలో టీబి ని లేకుండా చేయడానికి అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని మంచి ఆహారం తీసుకోవాలని వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావడం ద్వారా భారత దేశంలో టీబి వ్యాధిని అంతమోందించ వచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సబ్ సెంటర్ డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి,టి యు ఎస్ టి ఎస్ దేవేందర్ రెడ్డి ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సిబ్బంది గీతాంజలి, తిరుపతి ,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.



## మండపాలలో కొలువుదీరిన దుర్గామాత

**సూర్య, మల్యాల**



మండలంలో దేవీ నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి మండలంలోని తక్కళ్లపల్లి మల్యాల మ్యాడంపల్లి రామన్నపేట తాటిపల్లి గ్రామాల్లో సోమవారం దుర్గామాత మండపంలోని కొలువుదీరాయి ఈ సందర్భంగా భక్తులు దుర్గామాత ను తొమ్మిది రోజులపాటు వివిధ భక్తిశ్రద్ధలతో పూజిస్తూ 9వ రోజు భక్తులు దుర్గామాత ను ఊరేగింపుతో వెళ్లి చెరువుల్లో ఎస్సారెస్పీ కెనాల్ వరద కాలువల్లో నిమజ్జనం చేస్తారు

## పంచాయతీ కార్యదర్శి లతో ఏంపివో సమావేశం

**సూర్య, గంగాధర**



మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించినట్లు మండల పంచాయతీ అధికారి గౌరీ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల పరిధిలో ఇంటి పన్నులు, నల్ల బిల్లుల వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్యాప్చరింగ్ పూర్తి చేయుట, ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయుట, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు ఉన్నవారి వివరాలు ఈ కేవైసీ నమోదు చేయుట, స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ఈనెల నుండి అక్టోబర్ 2 వరకు గూగుల్ డ్రైవ్ లో అప్లోడ్ చేయుట, బతుకమ్మ ఏర్పాట్లను అన్ని గ్రామాల్లో చూసుకోవాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభలో పాల్గొన్న కరీంనగర్ జిల్లా ప్రతినిధులు

**సూర్య, కరీంనగర్**

భారత కమ్యూనిస్టు పార్టీ.సిపిఐ జాతీయ 25వ మహాసభలు 21 నుండి 25 వరకు పంజాబ్ రాష్ట్రం చండీఘర్ లోని కిసాన్ భవన్ లో ( సురవరం సుధాకర్ రెడ్డి నగర్) లో జరుగుతున్నాయని ఆ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా నుండి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి తో పాటుగా రాష్ట్ర కేంద్రం నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి లు హాజరైనట్లు పంజాల శ్రీనివాస్ తెలిపారు. పార్టీలో అత్యున్నతమైన జాతీయ మహాసభలో ప్రతినిధిగా మొట్టమొదటి సారి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాన్ని,మహాసభల స్ఫూర్తితో జిల్లాలో పార్టీని,ప్రజాసంఘాలను బలోపేతం చేయడం కోసం పనిచేస్తానని శ్రీనివాస్ తెలిపారు.



## మండల రెవెన్యూలో ప్రతి సోమవారం ప్రజావాణి

**- ప్రజావాణి లో దరఖాస్తు ఇస్తున్న బాధితుడు.**

**- తాసిల్దార్ ముద్దసాని రమేష్.**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం, రెవెన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించబడునని తాసిల్దార్ రమేష్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు ప్రజావాణికి హాజరై ప్రజల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తారని తాసిల్దార్ అన్నారు. గత పది సంవత్సరాలుగా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రజావాణి లేకపోవడంతో కరీంనగర్ కలెక్టర్ ఆఫీస్ లో నిర్వహించే ప్రజావాణికి చిగురుమామిడి మండల ప్రజలు వివిధ సమస్యల మీద దరఖాస్తు ఫారాలు ఇచ్చేవారేమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో చిగురుమామిడి మండల కేంద్రంలో అధికారులు ప్రజావాణి నిర్వహించడంతో , సంతోషం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు, తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి లో, ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి , మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజల వద్ద నుండి దరఖాస్తు ఫారాలు తీసుకొనబడునని తాసిల్దార్ తెలియజేశారు. గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తమ ఇల్లు కూలిపోయినదని, ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చినానని కలువల మొగిలి తెలియజేశారు. చిగురు మామిడి మండలంలో ఉన్న, 17 గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈరోజు మూడు దరఖాస్తులు వచ్చినాయని, తాసిల్దార్ ముద్దసాని రమేష్ తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు "సరస్వతి"విద్యార్థులు.

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్- 14 తైక్వాండో పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన పోటీల్లో పెద్దిగారి మణిక్రాంత్, రేగూరి శ్రీహాసిని గోల్డ్ మెడల్స్ సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను సోమవారం స్కూల్ లో అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, తైక్వాండో కోచ్ చింతలతాడెం శరత్ పాల్గొన్నారు.

## జిఎస్టి తగ్గింపు పై బిజెపి నాయకుల హర్షం

**సూర్య, రామడుగు**



వస్తు సేవలపై పన్నును (జీఎస్టీ) తగ్గించడంపై వినియోగదారులు వ్యాపారాలు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం జాడి బాల్ రెడ్డి నరహరి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ వస్తు సేవల పన్ను తగ్గింపు నేటి నుండి అమలవుతున్న కిరాణా షాపులుటీవీ షో రూమ్ బుక్ స్టాల్ మెడికల్ స్టోర్ లను సందర్శించి వినియోగదారులతో మాట్లాడారు. నిరుపేద మధ్యతరగతి వర్గాలకు సంబంధించిన నిత్యావసర వస్తువులపై జీఎస్టీని పూర్తిగా తగ్గించడం పై వినియోగదారులుహర్షం వ్యక్తం చేశారు, జీఎస్టీ ని తగ్గించడంపై వ్యాపారులు తమ వ్యాపారం ఇంకా అభివృద్ధి చెందుతుందని తెలిపారు, వీరి వెంట వెస్ట్ జోన్ నాయకులు గంటల నరసింహారెడ్డి, ఈ రెడ్డి తిరుమలరెడ్డి, నాంపల్లి శంకర్, జాడి అశోక్ పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షుల కుటుంబాన్ని పరామర్శ.

**- మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య.**

**సూర్య, చిగురుమామిడి**



చిగురు మామిడి మండలం ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే సిరాజ్ పాష, తండ్రి ఎస్కే మహమ్మద్ పాష సోమవారం ఉదయం 9 గంటలకు గుండెపోటు తో. మరణించారు. ఎస్కే మహమ్మద్ పాషా మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న. బిఆర్ఎస్. జిల్లా నాయకులు. కొత్త శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య,ప్యాక్స్ వైస్ చైర్మన్. కర్వేద మహేందర్ రెడ్డి, రైతుబంధు మండలం మాజీ అధ్యక్షుడు పెనుకుల తిరుపతి,మాజీ ఎంపిటిసి కత్తుల రమేష్ యాదవ్,ఓగులాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఎండి సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో కార్మికుల వాటా రూ.891 కోట్లు

**-34 శాతం చెల్లించనున్న యాజమాన్యం -గత ఏడాదితో పోల్చితే ఒక్కో కార్మికుడికి రూ.8,289 అధికంగా లభించనున్న బోనస్**

**-కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5,500 -మొత్తం 819 కోట్ల రూపాయలు కేటాయింపు**

**-సింగరేణి నికర లాభాలు రూ. 6,394 కోట్లు, లాభాల్లో కొత్త ప్రాజెక్టుల కోసం 4,034 కోట్లు కేటాయింపు**

**-రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన**


**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్స రంలో సాధించిన నికర లాభాల్లో సింగరేణి ఉద్యోగులకు 34 శాతం లాభాల వాటా బోనస్ చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి నికర లాభాలను ప్రకటిస్తూ లాభాల వాటాను వెల్లడించారు. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో రూ.6,394 కోట్ల రూపాయల నికర లాభాలు సాధించగా, దీనిలో సింగరేణి సంస్థ చేపట్టే కొత్త ప్రాజెక్టుల కోసం రూ.4,304 కోట్లను కేటాయించడం జరిగిందని, మిగిలిన రూ.2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం సొమ్ము అనగా రూ. 819 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సింగరేణిలోని సుమారు 41,000 మంది కార్మికులకు 34 శాతం లాభాల బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.1,95,610/- వరకు లభిస్తాయి. గత ఏడాదితో పోల్చితే సగటున ఒక్కో ఉద్యోగికి 4.4 శాతం అదనంగా రూ.8,289 మేర లాభాల బోనస్ లభించనుండటం విశేషం. గత ఏడాది సగటున ఒక్కో కార్మికుడి రూ.1,87,321/- లాభాల బోనస్ చెల్లించడం జరిగింది. అలాగే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మరో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఈ ఏడాది రూ.5,500 బోనస్ ను కూడా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి చరిత్రలో తొలిసారిగా 5,000 రూపాయల బోనస్ ను ప్రజా ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు.

### తెలంగాణలో గనులన్నీ సింగరేణికి దక్కేలా చూస్తాం

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు అన్ని సింగరేణి సంస్థకే చెందే విధంగా ప్రత్యేక చొరవ చూపనున్నామని, గతంలో ప్రైవేటు వ్యక్తులు వేలంపాట మార్గం ద్వారా కైవసం చేసుకున్న సత్తుపల్లి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను కూడా తిరిగి సింగరేణికి అప్పగించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ప్రైవేటు సంస్థలకు దీటుగా పనిచేయాలని, ఓపెన్ మార్కెట్ లో ఇతరులు తక్కువ ధరకు బొగ్గు అమ్ముతుంటే, సింగరేణి సంస్థ కూడా తక్కువ ధరకే బొగ్గు



అమ్మే స్థాయికి ఎదగాలని తెలిపారు. దేశానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి సంస్థను మరింతగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు .

### సింగరేణి ఇతర రంగాల్లోకి విస్తరించాలి:-

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు**

సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని, కీలక ఖనిజ రంగంలో బ్లాకులు చేపట్టి అభివృద్ధిలో ముందుకు పోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు నిధులు అవసరమై ఉంటాయని కాబట్టి సాధించిన నికర లాభాల్లో సుమారు 4,034 కోట్ల రూపాయలను కొత్త ప్రాజెక్టుల కోసం కేటాయించడం జరిగిందని, సింగరేణి కార్మికులు సింగరేణి అభివృద్ధికి సహకారం అందించాలని, కార్మిక సంఘాలు కూడా సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ స్వాగతం పలుకుతూ సింగరేణి సంస్థ ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల సహకారంతో ఒడిశా రాష్ట్రంలో నైని బ్లాకును సాధించిందని, కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించిందని, రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మేరకు త్వరలోనే కొత్త బొగ్గు బ్లాక్ లను వేలం పాట మార్గం ద్వారా సాధిస్తుందన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరెన్నో విస్తరణ ప్రాజెక్టులు చేపట్టనున్నదన్నారు .

### - లాభాల వాటా బోనస్ ప్రస్థానం 2000 నుంచి 2 లక్షల వరకు...

1999-2000 సంవత్సరంలో తొలిసారిగా సంస్థను కాపాడాలని, ఉద్యోగుల్లో పని సంస్కృతిని మెరుగు పరచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సింగరేణి యాజమాన్యం లాభాల వాటా బోనస్ ను ప్రకటించింది. ఆ సంవత్సరంలో వచ్చిన లాభాలు 300 కోట్లు కాగా యాజమాన్యం 10 శాతం బోనస్ ప్రకటించింది. ఇది 30 కోట్లు మాత్రమే. నాడు సింగరేణిలో పనిచేస్తున్న 1 లక్ష 7 వేల మంది కార్మికులకు ఈ 30 కోట్లను పంచగా ఒక్కొక్కరికి రూ.2782 బోనస్ లభించింది. 2000-2001 లో సగటున ఒక్కో ఉద్యోగికి రూ.805 చొప్పున బోనస్ లభించింది. అప్పట్లో కార్మికుల సగటు జీతం రూ.8,500 మాత్రమే కావడం గమనార్హం. ఇప్పుడు సగటున జీతం రూ.1.7 లక్షలుగా ఉండటం విశేషం. గత ఏడాది ప్రజా ప్రభుత్వం వారు 33శాతం లాభాల వాటా బోనస్ ను ప్రకటించారు. మొత్తం 763 కోట్ల రూపాయలను 33 శాతం లాభాల వాటా కింద పంపిణీ చేయగా ఒక్కొక్కరికి సగటున 1 లక్ష 87 వేల రూపాయలున బోనస్ కాగా,ఈ ఏడాది నికర లాభాల్లో కేటాయించబడిన రూ.2360 కోట్ల రూపాయలలో, 34 శాతం లాభాల వాటా బోనస్ ప్రకటించగా ఒక్కొక్కరికి సగటున రూ. 1,95,610 లు లభించనున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం చెల్లించిన లాభాల బోనస్ తో పోలిస్తే ఈసారి మంచి మెరుగుదల కనిపిస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల చెల్లింపు తర్వాత లాభాలు రూ.4701 కోట్లు కాగా 2024 25 లో ఇవి 36 శాతం వృద్ధితో రూ.6394 కోట్లకు చేరాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాలరావు, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు పి. బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి,మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, గడ్డం వినోద్, దానం నాగేందర్, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్)కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈఅండ్ఎం)మోకాళ్ళ తిరుమలరావు, కోల్ మూవ్ మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.వెంకన్న జాదవ్, జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్), మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్, జనరల్ మేనేజర్ (పర్సనల్) కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, జీర్పూర్**

దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి ఇతర ఊళ్లకు వెళ్లే సందర్భాలు ఎక్కువ. ఈ సమయంలో చోరీలను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్ఐ రాజు వివరించారు. మీ ఇంటిపై నిఘా ఉంచమని మీ ఇరుగుపొరుగు వారికి చెప్పండి. వారి సెల్ ఫోన్ నంబర్లు మీ దగ్గర ఉంచుకోండి. మీ ఇంటికి సంబంధించిన ఏవైనా అనుమానాస్పద విషయాలు ఉంటే వెంటనే మీకు తెలియజేయమని చెప్పండి.బంగారం, డబ్బు జాగ్రత్త: మీరు ఊరెళ్లేటప్పుడు ఇంట్లో ఎక్కువ డబ్బు, బంగారం ఉంచకుండా వాటిని బ్యాంకు లాకర్‌లో భద్రపరచడం ఉత్తమం. బీరువా తాళాలను ఇంట్లో పెట్టకుండా మీతో తీసుకెళ్లండి.సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త: మీరు ఊరెళ్తున్నట్లు సోషల్ మీడియాలో, వాట్సాప్ స్టేటస్‌లలో పెట్టకండి. ఇది నేరగాళ్లకు మీ ఇల్లు ఖాళీగా ఉందని తెలియజేస్తుంది. లైట్లు వేసి ఉంచండి: ఇంటికి తాళం వేసినప్పుడు, ఇంట్లోని ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచడం మంచిది. అలాగే, తాళం బయటకు కనిపించకుండా డోర్ కర్టెన్ వేయండి. కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను నివారించవచ్చు. ఈ విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు. ఉదయం పూట పేపర్లు, పూల మొక్కలు అమ్మేవారి రూపంలో లేదా రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచండి. అలాంటి అనుమానితుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సాధారణ అత్యవసర సమయంలో: డయల్ 100 చేయగలరు.



## జీఎస్టీ తగ్గింపుతో మధ్య తరగతికి ప్రయోజనం

**సూర్య, హుజురాబాద్:**

జీఎస్టి ఈనెల 22 నుండి స్లాబులు తగ్గించడం వల్ల మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ఓ వాహనాల షోరూంలో ధరలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల పేద, మధ్య తరగతి వారికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. బీమా పాలసీల చెల్లింపులకు కూడా తగ్గనుందని అన్నారు. ప్రజలకు కలిగే ప్రయోజనం గురించి కేంద్రం ఆలోచించడం వల్లనే జీఎస్టి స్లాబులను తగ్గించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, ఈదులకంటి రవీందర్ రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, గంగిశెట్టి రాజు, పైళ్ల వెంకటరెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్, సబ్బని రమేష్, కొడిమ్యాల పవన్, మోతె తిరుపతి, కొండల్, దేవేంద్ర, ఆవుల సదయ్య, పున్నం, తాళ్లపల్లి హరీష్, గుర్రం సంతోష్, చల్లూరి శ్రీధర్, యాట రాజేష్, ఖన్నా, రావుల పున్నమి చందర్, మర్రి రవీందర్, తాళ్లపల్లి దేవేంద్ర, నరేష్ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

**- ఆకట్టుకున్న చిన్నారుల కోలాట నృత్యాలు..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ.. సంస్కృతి, సంప్రదాయాలలో ప్రపంచంలోనే తెలంగాణ ప్రత్యేకతను చాటుతుంది. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ ముగిసే ఈ వేడుకలను రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలను పెద్దపల్లి పట్టణంలోని స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ శైలజ రామ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులతో తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను కొలుస్తూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. చిత్తు చితల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికినమ్మో ఈ వాడలోన... అంటూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చేసిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు అర్థమయ్యేలా కన్నుల పండుగగా బతుకమ్మ వేడుకలను నిర్వహించిన స్మార్ట్ కిడ్స్ పాఠశాల యజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

## పలువురికి ప్రశంసా పురస్కారాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి, వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ల ఆధ్వర్య ంలో ప్రశంసా పురస్కారాలు పొందారు. హుజురాబాద్ మండలం కందు గుల గ్రామానికి చెందిన యాంసాని ప్రవంతి, చాడ దేవేంద్రలకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విద్యారత్న పురస్కారం, పెద్దపాపయ్య పల్లికి చెందిన యాళ్ళ శిరీష కు రుద్రమదేవి శౌర్య పురస్కారం, ఇప్పలనర్సింగాపూర్ కి చెందిన గూడూరి చైతన్య రెడ్డి కి పుడమి పుత్ర పురస్కారం, కందుగుల గ్రామానికి చెందిన కొన్ని సమ్మిరెడ్డి కి కళారత్నా పురస్కారాలను రామగుం డం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి, అధ్యక్షులు వైద్యుల మధుకర్, కార్యదర్శి, సాహిత్య అకాడమీ నామోజు బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేట్ చక్కర ఫ్యాక్టరీ

# పున ప్రారంభించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- బ్యాంకులలో ఉన్న బకాయిలు చెల్లింపుకు 172 కోట్ల నిధులు మంజూరు చేయడమే ముఖ్యమంత్రి చిత్తశుద్ధి**

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య మెట్‌పల్లి**



ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 172 కోట్ల నిధులు మంజూరు చేసాడని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. చక్కర కర్మాగారం పున:ప్రారంభం, పసుపు బోర్డు ప్రారంభం రైతులకు సెంటిమెంట్ గా మారాయని. వరికి ప్రత్యామ్నాయంగా దాదాపు 3 దశాబ్దాలుగా రైతులు ఆరుతడి పంటలు మొక్కజొన్న, చెరుకు ఉత్పత్తిపై ఆధారపడ్డారని, సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో చక్కర కర్మాగారంలో 51శాతం వాటా విక్రయించి ప్రైవేటీకరణ చేశాడన్నారు. ఉద్యమ సమయంలో ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న చక్కర కర్మాగారం తెలంగాణ ప్రభుత్వ పరంగా నిర్వహించాలనే ఉద్యమించారు. ప్రభుత్వపరంగా చక్కర కర్మాగారం నిర్వహించాలని రత్నాకర్ రావు సబ్ కమిటీ నివేదిక అందజేసిందని. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చక్కర కర్మాగారం ప్రభుత్వ పరంగా నిర్వహించాల్సి ఉండగా, పూర్తిగా మూసివేశారన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగుకు ఎంచుకున్నారన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి చక్కర కర్మాగారం సందర్శించి, పున: ప్రారంభిస్తామని హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చక్కర కర్మాగారం ఏర్పాటు చేస్తామని గవర్నర్ ప్రసంగంలో సైతం పేర్కొని, ఆ దిశగా చర్యలు చేపట్టారని. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో పునః ప్రారంభంపై విధివిధానాలపై కమిటీ వేశారని. కమిటీలో తాను కూడా సభ్యుడిగా ఉండి చక్కర కర్మాగారం సందర్శించి పరిశీలించానన్నారు. ప్రైవేట్ యాజమాన్యం ఆధ్వర్యంలో చక్కర కర్మాగాల ఆస్తులు బ్యాంకుల్లో తనఖా పెట్టి అప్పులు తీసుకువచ్చారని. శ్రీధర్ బాబు కమిటీ సిఫార్సుల మేరకు చక్కర కర్మాగారం పున: ప్రారంభించాలనే ఆలోచనకు కార్యరూపం దాల్చేందుకు బ్యాంకుల్లో తనఖా పడిన ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు బ్యాంకులకు సింగిల్ సెటిల్మెంట్ కింద రూ.172 కోట్లు చెల్లింపు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. మారిన కాలానికి అనుగుణంగా బోధన్ ప్రాంతంలో రైతులు పామాయిల్ సాగుపై ఆసక్తి చూపుతున్నారని, జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం గాయత్రి చక్కర కర్మాగారంపై ఆధాపడి దాదాపు 1500 హెక్టార్లలో చక్కర సాగు చేస్తున్నారు. చక్కర సాగులో ఒక్కసారి పెట్టుబడితో మూడేళ్లు దిగుబడి వస్తుందని. చక్కర సాగు హార్వేస్టింగ్లో ప్రభుత్వం తోడ్పాటు అందించినట్లయితే రైతులకు ప్రోత్సాహకంగా ఉంటుందని, చక్కర కర్మాగారం పునః ప్రారంభం కావాలంటే పదివేల ఎకరాల్లో చెరుకు సాగు చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీ ప్రారంభిస్తామనే విశ్వాసం రైతుల్లో కల్పిస్తే, చెరుకు సాగు చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఏ మేరకు రైతుకు తోడ్పడుతుందని, నూతన ఫ్యాక్టరీలకు విద్యుత్, నీరు, జీఎస్టీ రాయితీలు అందిస్తుంది అనేది ప్రధానం. కేంద్ర ప్రభుత్వం సైతం వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ సైతం సరళీకృతం చేసింది. జగిత్యాల ప్రాంత రైతుల అభిప్రాయాలు, మనోభావాలు తెలుసుకునేందుకు.. పరిశ్రమల శాఖ కార్యదర్శి తోపాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రైతుల అభిప్రాయాలను సేకరించేందుకు ఈ నెల 26న వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం. రైతాంగం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. పసుపు బోర్డు ఏర్పాటు పట్ల రైతులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన క్యాంపు కార్యాలయాన్ని పసుపు బోర్డు కార్యాలయానికి అందజేశారు. నాణ్యమైన విత్తనం పొందినప్పుడు మరింత దిగుబడి పెరిగే అవకాశం ఉంది. గతంలో 20వేల ఎకరాల్లో చెరుకు సాగు చేపట్టారు. ప్రస్తుతం కర్మాగారం పున: ప్రారంభించేందుకు కనీసం పదివేల ఎకరాల సాగు చేపట్టాల్సిన అవసరం ఉంది. వరికి ప్రత్యామ్నయంగా మొక్కజొన్న సాగుకు క్వింటాల్ కు మద్దతు ధర రూ.2400 అందిస్తున్నాం. గతంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినం. ఈ ఏడాది కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 6 నుండి ప్రారంభించాలని, సన్న రకాలకు ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో రైతులు అధికంగా సన్నరకాలు సాగు చేపట్టిన నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ప్రారంభించాలని కోరారు. చక్కర కర్మాగారం పున: ప్రారంభించేందుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. చక్కర కర్మాగారం పునః ప్రారంభం జగిత్యాల జిల్లాకు ఒక వరం లాంటిది అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,సత్యనారాయణ, కిషాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి,మాజీ జడ్పిటిసిలు ఆకుల లింగా రెడ్డి, కొంతం రాజం, వెంకట్ రెడ్డి, పట్టణ కార్యదర్శి రాంప్రసాద్, సంతోష్ రెడ్డి, ముఖిమ్, గాజా రాజారెడ్డి, రాజేష్, జీవన్, షేక్ మహ్మద్, మహేందర్, జాకీర్, జగన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దేవీ అమ్మవారి శోభాయాత్ర

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో సోమవారం శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా గాంధీనగర్‌లో ఆంజనీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించనున్న శ్రీ దేవీ అమ్మవారి శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుల్లతో రహదారి గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారి మండపంలో ప్రతిష్టించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు. ఈ శోభ యాత్రలో మహిళలు, యువతులు, యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**సూర్య రుద్రంగి**



విద్యార్థులపై తల్లిదండ్రులు ఇంటి వద్ద వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భార్గవి అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భార్గవి మాట్లాడుతూ విద్యార్థుల చదువు, క్రమశిక్షణ పట్ల ఉపాధ్యాయుల పాత్ర ఎంత ఉంటుందో తల్లిదండ్రుల పాత్ర అంతే ఉంటుందన్నారు. త్వరలో నిర్వహించే మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనాలని సూచించారు. అనంతరం కళాశాల అభివృద్ధికి 10వేల రూపాయల ఆర్థికసాయం చేసిన గ్రామానికి చెందిన నేవూరి చంద్రయ్యను ఉపాధ్యాయులతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ భార్గవి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య రుద్రంగి**



మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ పండుగ సంబరాలను సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ తెలంగాణలో అతి ముఖ్యమైన బతుకమ్మ పండుగను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ రకాలైన పూలు తీసుకువచ్చి బతుకమ్మను పేర్చి తెలంగాణ బతుకమ్మ ఆటపాటలతో ఆడిపాడి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ మహిళా సోదరి మనులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తిపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి

**సూర్య సిరిసిల్ల టౌన్**

పిడుగుపాటుకు గొర్రెలు కాపరి మృతి చెందిన ఘటన సిరిసిల్ల పట్టణంలోని రగుడు ప్రాంతంలో జరిగింది. సాయంత్రం కురిసిన వర్షానికి సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం వరదవెల్లి గ్రామానికి చెందిన మొగిలి మల్లయ్య అనే పశువుల కాపరి రగుడు గ్రామంలో గొర్లను మేపుతుండగా వర్షంతో పాటు పిడుగులు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ప్రధాన మోడీకి పాలాభిషేకం

**సూర్య జగిత్యాల అర్బన్**

దసరా కానుకగా నరేంద్ర మోడీ భారతీయులకు ఇచ్చిన వరం జీఎస్టీ తగ్గింపును పురస్కరించుకొని భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు నాయకత్వంలో జీఎస్టీ గురించి ప్రజలకు వివరిస్తూ మోడీ చిత్రపటంతో జగిత్యాల పాత కూరగాయల మార్కెట్ నుంచి టవర్ వరకు ర్యాలీగా వెళ్లి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వక్తలు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర, కిరాణా వస్తువుల ధరలు తగ్గి లాభం జరుగుతుందని దీనివల్ల ఆ వర్గాలు పొదుపు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని పన్నులు తగ్గించడమే కాకుండా ఆరోగ్య,జీవిత బీమా లాంటి వాటికి పూర్తిగా పన్ను లు మినహాయించారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, సామాజిక వేత్త చిట్ల గంగాధర్, నరేందుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, గాదాసు భూమయ్య, ఆర్ఎస్ఎస్ వీరన్న, తునికి అంజన్న, గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్, బొందుకూరి శ్రీనివాస్, ఎడమల వెంకటరెడ్డి, మహేష్, సంపత్ రావు, కె ఆర్ కృష్ణ, మండలోజు ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఉర్దూ పాఠశాల అభివృద్ధికి 49 లక్షలు మంజూరు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని 17వ వార్డులో ఉర్దూ పాఠశాల అభివృద్ధి కోసం 49 లక్షల రూపాయల నిధులు అవసరమవగా వెంటనే మంజూరు చేయించడానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావుకి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మహమ్మద్ అక్బర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధుల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడటంతో పాటు పాఠశాలలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేసుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ అక్బర్‌కి శాలువాతో సన్మానం చేశారు. ముజాహిద్ మాట్లాడుతూ ఏ పార్టీకి చెందిన వారైనా సరే మన పిల్లల విద్య కోసం కృషి చేస్తే వారిని అభినందించాలి. ఈ నిధుల ద్వారా లైబ్రరీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి సదుపాయాలు మెరుగుపడతాయి. ఈ కార్యక్రమంలో 17వ వార్డు మాజీ కౌన్సిలర్ సాగ్రబి, కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ ఖయ్యూం మీనా మస్జిద్ సదర్ అబ్దుల్ బారి, ఇస్మాయిల్, ఆసిఫ్,అలీమ్,సాహిద్,అంజద్, సల్మాన్ పిల్లల తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ అధికారి ప్రభాకర్ రావు మృతికి టాస్కా సంతాపం

**సూర్య మెట్‌పల్లి**



డివిజన్ సీనియర్ సిటీజేన్స్ కేసుల పరి ష్కారనికి ప్రభుత్వం నియమించిన కౌన్సిలింగ్ అధికారి వెల్ముల ప్రభాకర్ రావు ఈ నెల 20 న ఆకస్మిక మృతి చెందడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభాకర్ రావు సీనియర్ సిటీజేన్స్ మెట్‌పల్లి డివిజన్ కోశాధికారిగా,కౌన్సెలింగ్ అధికారిగా నిరాదర ణకు గురవుతున్న పలువురు వయో వృద్ధుల కేసుల పరిష్కారానికి కృషి చేశారని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి,ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెలముల ప్రకాశ్ రావు, పట్టణ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, ఉపాధ్యక్షుడు స్వామి, దిండిగాల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణం యజమానిని కొట్టిన వ్యక్తి పై కేసు నమోదు నమోదు

**సూర్య చందుర్తి.**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కిరాణం దుకాణం యజమాని బుర్ర మల్లేశం కిరాణం దుకాణం నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఇట్టి క్రమంలో ఆదివారం రోజున రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన జీడి గణేష్ కిరాణం సామాను ఉద్దెర ఇవ్వమని అడగగా, దానికి నిరాకరించిన కిరాణం దుకాణం యజమాని మల్లేష్ ని నానా బూతులు తిట్టి చేతులతో కొట్టడని మల్లేశం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు చందుర్తి ఎస్సై జె రమేష్ తెలిపారు.

## సింగరేణి కార్మికులను

# నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - 34 శాతం కాదు 12.8 శాతం మాత్రమే లాభాల వాటా

### - మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్



**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ కంపెనీలో గడిచిన ఆర్థిక సంవత్సరం సంస్థ ఆర్జించిన వాస్తవ లాభాల నుంచి లాభాల వాటా చెల్లింపులో గత సంవత్సరం కూడా సంస్థ అభివృద్ధి పేరిట సగం డబ్బులు పక్కన పెట్టారని ఇప్పుడు అదే విధానాన్ని కొనసాగించారని మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి తో కలిసి ఆయన మాట్లాడారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 34 శాతం లాభాల వాటా ఇవ్వాల్సి ఉండగా, ప్రభుత్వ పెద్దలు చెబుతున్న లెక్కల ప్రకారం కార్మికులకు దక్కుతుంది కేవలం 12.8 శాతం వాటా మాత్రమేనని, కార్మికులను నమ్మించి గొంతు కోయడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి కంటే 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ లాభాలు వచ్చాయని, కార్మికులకు కూడా ఈసారి ఎక్కువ డబ్బులు వస్తాయని ఎంతో ఆశగా ఎదురుచూసినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సింగరేణి సంస్థ ఆర్జించిన వాస్తవ లాభాల నుంచి లాభాల వాటా ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు ఎందుకు అభివృద్ధి పేరిట రూ.4,034 కోట్లు పక్కనపెట్టి కేవలం రూ.2,360 కోట్ల నుండి 34 శాతం వాటా అంటే వాస్తవ లాభాలను పరిగణలోకి తీసుకుంటే 12.8 శాతం వాటానే కార్మికులకు దక్కుతుందని అన్నారు. ప్రజా భవన్ లో అట్టహాసంగా కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని కార్మికులు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జించిన వాస్తవ లాభాలు రూ.6394 కోట్లు అయితే ఇందులో నుండి రూ.4034 కోట్లు విస్తరణ పేరిట పక్కన పెట్టి, మిగిలిన రూ.2360 కోట్లలో 34 శాతం అంటే కార్మికులకు రూ.802 కోట్లు మాత్రమే లాభాల వాటా పేరిట చెల్లించడం జరుగుతుందని చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను విస్తరణ పేరిట పక్కన పెట్టిన కోట్లాది రూపాయల డబ్బులను ఎక్కడ ఖర్చు పెట్టారు శ్వేత పత్రం విడుదల చేయాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

## పేదలకు ఊరటనిచ్చిన జీఎస్టీ స్లాబ్ తగ్గింపు

**- బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి సదానందం**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వస్తు సేవా పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులను చేపడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు లాభం చేకూరనుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం తెలిపారు. జిఎస్టి స్లాబుల తగ్గింపును స్వాగతిస్తూ సోమవారం జెండాచౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా సదానందం మాట్లాడుతూ, సోమవారం నుండి నూతన పన్నువిధానాలు అమల్లోకి వస్తాయని, ఆత్మనిర్భర్ భారతుగా దేశం ఎదగడంలో ఈ నిర్ణయం తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. జిఎస్టి తగ్గింపుతో ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరకే పొందవచ్చునని తెలిపారు. అన్నివర్గాల ప్రజలకు ఈ తగ్గింపు విధానం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని సదానందం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మౌటం నర్సింగం, అక్కెపల్లి క్రాంతికుమార్, శివంగారి సతీష్, మోర మనోహర్, పెండ్యాల కరుణాకర్, ముస్త్యాల సంతోష్, కాసనగొట్టు విజయ్, మంథెన కృష్ణ, వాతరాజు రమేష్, కుక్క వంశీ, బండ కరుణాకర్, తిరుపతి, సాగర్, వినయ్, అఖిల్, ప్రమోద్, సత్యం, మల్లారెడ్డి, అనుదీప్, రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు వీధి దీపాల వితరణ

**సూర్య,ఇల్లంతకుంట**

కందికట్కూరు గ్రామానికి చెందిన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి శ్రీనివాస్ కందికట్కూర్ గ్రామానికి సుమారు 100 వీధి దీపాలను, 4 హెవీ లైట్లను గ్రామానికి వితరణగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ కు అందచేసింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నదే తన ఉద్దేశమని అన్నారు.గ్రామం మొదలయినా చోటు నుంచి మానేరు నది వరకు ఈ లైటింగ్ వ్యవస్థ ఉంటుందని అన్నారు.మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజలకు సేవ చేయడమే తన బాధ్యతగా భావిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్ గౌడ్, సీనియర్ నాయకులు రోషల్ గౌడ్, కాంగ్రెస్ నేతలు వెలిశాల శ్రీనివాస్, దొమ్మాటి భాగ్య, దేవవ్వ, లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ప్లంబర్ కోర్స్ కోసం దరఖాస్తులు సమర్పించాలి

**- జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సెప్టెంబర్ 27 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ఉచితంగా ప్లంబర్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఎన్.సి.సి.ఎల్, స్కూల్ బిల్డింగ్ , ఎన్టిపిసి గోదావరిఖని ద్వారా నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ యువతకు 90 రోజుల పాటు ప్లంబర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. క్రిస్టియన్ / రోమన్ కాథలిక్ / ఆంగ్లో-ఇండియన్,సంబంధిత తహసిల్దార్ గారి ద్వారా జారీ చేయబడిన బిసి-సి కుల ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జత చేయాలని లేదా బాప్టిస్మ్ సర్టిఫికేట్ తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ రు.10/- ల బాండ్ పేపర్ తో తప్పనిసరిగా ఇవ్వాలని, అభ్యర్థుల వయసు 18 నుండి 45 లోపు ఉండాలని అన్నారు.దరఖాస్తుదారుల తల్లి తండ్రుల సంవత్సర ఆదాయం రూరల్ లో రూ.1,50,000/- లక్షలు, అర్బన్ లో 2 లక్షలకు మించ కూడదని, 7 వ తరగతి చదివి ఉండాలని, అధార్ కార్డు / వోటర్ ఐ.డి. కార్డు తప్పని సరిగా కలిగి ఉండాలని, ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థలలో పైన తెలిపిన ప్లంబర్ కోర్సు లో ఇంతకుముందు శిక్షణ తీసుకొని ఉన్నవారు అర్హులు కారని , ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 9963313318 లేదా 9000294176 నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు.

## ఆలయంలో హుండీ పగలగొట్టి నగదు చోరీ

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో అటవీ ప్రాంతంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి హుండీని పగలగొట్టి భక్తులు సమర్పించిన నగదును చోరీ చేశారు. చోరీ విషయాన్ని సోమవారం ఉదయం పూజారి రాములు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీ నివాస్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## వేములవాడలో అరుదైన సంఘటన

**- 4 కిలోల బరువుతో శిశువు జననం**

**సూర్య వేములవాడ**

వేములవాడలో అసాధారణంగా బరువైన 4 కిలోల బరువున్న శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించింది. తులసి హాస్పిటల్ లో నమలిగుండుపల్లి గ్రామానికి చెందిన 25 ఏళ్ల నిహారిక మొదటి కాన్పులోనే నాలుగు కేజీల బాబుకు జన్మించిన శిశువు జననాన్ని 'అరు దైన కేసు'గా అభివర్ణించారు. శిశువు జన్మిం చిన తులసి హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అనిత మాట్లాడుతూ "సోనోగ్రఫీ తర్వాత, రేడియాలజిస్టులు శిశువు బరువుగా ఉందని నిర్ధారించారు. మేము నాలుగు కిలోలు ఉండవచ్చని భావించి సి-సెక్షన్ కోసం సిద్ధం చేసామని, అయితే, తరువాత మేము సాధారణ ప్రసవానికి నిర్ణయించుకున్నామని తెలిపారు.

## విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్ నెస్ ఇంటర్న్‌షిప్ శిక్షణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



విద్యార్థులు నైపుణ్య అభివృద్ధి కోసం ప్రత్యేకమైన బ్యూటీ అండ్ వెల్నెస్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోచయ్య తెలిపారు.సోమవారం పెద్దపల్లి లోని అపూర్వ బ్యూటీ పార్లర్ లో శిక్షణ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ ట్రైనింగ్ ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సులభంగా పొందేలా చేయడమని అన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ శిక్షణ పొందడం ఎంతో అవసరమని ఈ ప్రోగ్రామ్ లో పిల్లలకు శిక్షణను అందిస్తున్న అపూర్వ బ్యూటీ పార్లర్ సునీత కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇలాంటి ప్రోగ్రామ్ ద్వారా ఆత్మవిశ్వాసం పెరగడమే కాక, భవిష్యత్లో ఉపయోగపడే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ సంధ్య ప్రత్యేక పర్యవేక్షణ శిక్షణ జరుగుతుంది.శిక్షణ కార్యక్రమం ను వైస్ ప్రిన్సిపాల్ అకుల రమేష్ పరిశీలించారు.శిక్షణ పది రోజుల పాటు సాగుతుందని కో ఆర్డినేటర్ సంధ్య తెలిపారు.

## బోరుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నిధులతో మంజూరు చేయించిన బోరును స్తంభంపల్లి గ్రామ పోచమ్మ అలయం వద్ద వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి అక్కరపల్లి ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రగిరి వెంకటేష్ ,పోచమ్మ ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ అల్లూరి నరసింహారెడ్డి , మల్కాపూరం మాజీ సర్పంచ్ కోరవు నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుపుల మహేష్ గౌడ్ , మాజీ వార్డు సభ్యులు చింతల కోట శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కస్తూరి బాపురెడ్డి , మండల గౌడ సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కందాడి కిరణ్ రెడ్డి, గంగాధర వెంకటరమణ అక్కెనపల్లి అశోక్ ,అక్కనపల్లి బానయ్య , లక్ష్మీరాజం, అక్కెనపల్లి లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక భరోసా దరఖాస్తుల కోసం ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం తెలిపారు.పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంతన్న కా సహారా అనే పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద పేద మైనారిటీ (ముస్లిం, సిక్, బుద్దిష్ట, జైన్, పార్సి) లకు 50 వేల రూపాయలు, రేవంతన్న కా సహారా యోజన పథకం కింద ఫకీర్ , దూదెకుల, పేద ముస్లిం అభివృద్ధికై మోపెడ్ లు, బైకులు, ఈ-బైక్ లో కొరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నారని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు https://tgobmms.cgg.gov.in ద్వారా అక్టోబర్ 6 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత పరచాలని అన్నారు. దరఖాస్తుదారుడి వయో పరిమితి 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఒక సంవత్సరంలో ఒకరికి మాత్రమే ఆర్థిక సహాయం ఇవ్వబడుతుందని, గత 5 సంవత్సరాల నుంచి టి.జి.ఎం.ఎఫ్.సి నుంచి ఆర్థిక సహాయం తీసుకున్నవారు అర్హులు కాదని అన్నారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు తప్పనిసరిగా 5వ తరగతి ఉత్తీర్ణత ఆ పై చదివి ఉన్నవారు అర్హులని, జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు.

## నేడే సదరం శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సిరిసిల్ల, వేములవాడ నందు మంగళవారం రోజున సదరం శిబిరమును నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సంబంధిత వైద్యాధికారులు సూచించిన విధంగా ఈనెల 23న కంటిచూపు, 24న వినికిడి,25న ఆర్తో, 26న మానసిక శిబిరమును నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# చిరు వ్యాపారుల సంక్షేమానికి లోక్ కళ్యాణ్ మేళా

## - మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్

**సూర్య,రాయికల్**

చిన్న వ్యాపారుల సంక్షేమానికి లోక్ కళ్యాణ్ మేళా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ అన్నారు.మెప్మా కార్యాలయంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం స్వానిధి పథకం కింద చిన్న చిన్న వ్యాపారులు,వీధి వ్యాపారులకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని,లోక్ కళ్యాణ మేల ఉత్సవాలు ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరపాలని కేంద్ర ఆదేశాల నేపథ్యంలో రాయికల్ మున్సిపల్ పరిధిలో ఈ పథకం పై మెప్మా ఆర్పీలు చిరు వ్యాపారులకు,వీధి వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నారనీ




ఆయన తెలిపారు.గతంలో వీధి వ్యాపారులు,చిన్న వ్యాపారులు 10 వేల రూపాయల రుణాన్ని పొందగా,ఇప్పుడు ఆ మొత్తం 15 వేల రూపాయలకు పెంచారని,అంతేకాక ఇప్పటికే రుణం తీసుకుని చెల్లింపులు సక్రమంగా చేసినవారికి మరింత సాయం అందిస్తూ,25 వేల రూపాయల రుణం పొందే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఈ రుణాలను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.రాయికల్ మున్సిపల్ పరిధిలోని వ్యాపారులు,వీధి వ్యాపారులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరుతూ, అవసర మున్నవారు ఆర్పీలు లేదా మెప్మా సీవో,టీఎంసీ అధికారులను సంప్రదించి తమ వ్యాపారాల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం మెప్మా టీఎంసీ శరణ్య మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు,చిరు వ్యాపారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని,పథకం యొక్క ప్రయోజనాలను పొందాలని ఆమె సూచించారు. పథకం యొక్క ప్రయోజనాలు అందరికీ చేరేటట్లు మెప్మా ఆర్పీలు అందరికీ అవగాహన కల్పిస్తు న్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

## - 2లీటర్ల నాటు సారా, 20లీటర్ల బెల్లం పానకం స్వాధీనం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం గజ సింగవ రం గ్రామ శివారులోని గుడిసెలో నడుపుతున్న గుడుంబా స్థావరాలు పై సోమవారం గంభీరావుపేట పోలీసులు దాడులు నిర్వహించారు. రెండు లీటర్ల నాటు సారా, 20 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకున్నారు. తయారీదారులు గజ సింగవరం గ్రామానికి చెందిన ముచ్చ లక్ష్మయ్య, సరోజ లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. వీరివెంట పోలీస్ సిబ్బంది బాల శ్రీనివాస్ అనిల్ సాయి రామకృష్ణ వెంక టేష్ వేణుఉన్నారు. గుడుంబా తయారుచేసిన అమ్మిన కేసులు నమోదు చేస్తామని ఎస్సై పేర్కొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లోని నర్సరీ, ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికులతో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూని యన్(ఐఎన్టీయూసీ) సెంట్రల్ సెక్రెటరీ, ఆర్జీ-3 ఇంచార్జి ఉడుత శంకర్ యాదవ్ సమావేశం నిర్వహించారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా కింద రూ.5500/- చెల్లించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ, కనీసవేతనాల సలహా మండలి జనక్ ప్రసాద్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 సెక్రటరీ శ్రీరాముల కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సంయుక్తంగా ప్రకటించిన సింగరేణి వార్షిక లాభాల వాటాలో కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర అన్యాయ ం జరిగిందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) అధ్యక్షులు ఎండి.రాసోద్దిన్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ సాధించిన రూ.2360/- కోట్ల లాభాలలో సింగరేణిలో పనిచేస్తున్న 32 వేల మంది కాంట్రాక్టు కార్మికుల శ్రమ దాగి ఉన్న విషయం అందరికీ తెలిసిందేనని, కాంట్రాక్టు కార్మికుల శ్రమ లేకుండా సింగరేణి సంస్థ అన్ని వందల కోట్ల రూపాయల లాభాలను అర్జించలేదని అన్నారు. గడిచిన సంవత్సరం ప్రకటించినట్టుగానే ఈ సంవత్సరం కూడా కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 5500 రూపాయలు ప్రకటించి సింగరేణి యాజ మాన్యం కాంట్రాక్టు కార్మికులకు మొండి చేయి చూపించిందన్నారు. సింగరేణి సంస్థ ఆర్జించిన వార్షిక లాభాలలో ప్రధానంగా ఓపెన్ కాస్ట్ నుండి వచ్చినటువంటి ఉత్పత్తి ఆధారంగానే సంస్థ లాభాలను ఆర్జిస్తుందని, ఓపెన్ కాస్ట్ లలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 24 ఓపెన్ కాస్ట్ లలో సుమారు 12,000 మంది కాంట్రాక్టు కార్మికులు ఓబి ఆపరేటర్లుగా, ఇతరత్ర విభాగాలలో పనిచేస్తున్నటువంటి పరిస్థితి ఉందని, వారి ద్వారానే ఈ యొక్క సంస్థలో అధిక లాభాలు వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా సింగరేణి ప్రకటించినటువంటి వార్షిక లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు సుమారు 20 వేల రూపాయలు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల లాభాల వాటలో తీవ్ర అన్యాయం జరిగిందని, దీనికి నిరసనగా ఈ నెల 23వ తేదీన సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# కరీంనగర్‌లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ గోడౌన్‌లో అగ్ని ప్రమాదం

## - రూ.13.5 లక్షల నష్టం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని పద్మనగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న హుమెరా ఇండస్ట్రీస్ ప్లాస్టిక్ రీసైక్లింగ్ గోడౌన్‌లో శనివారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.గోడౌన్‌లో నిల్వ ఉన్న సుమారు రూ.10 లక్షల ప్లాస్టిక్ కవర్లు, ఒక FZ బైక్, రూ.3 లక్షల విలువైన డీజిల్ జనరేటర్ దగ్ధమై మొత్తం రూ.13.5 లక్షల నష్టం జరిగినట్లు యజమాని ఎం.డి. హఫీజ్ తెలిపారు. ఈ ఘటనపై వర్కర్ దశరథ్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు విచారణ చేపట్టారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ సంస్కృతిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తుగా నిలిచే బతుకమ్మ వేడుకలను సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.బతుకమ్మ మాటలతో అందరిని అలరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన అని చెప్పి ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ వాళ్లు పబ్బం గడుపుతున్నారని ఉన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని, బతుకమ్మ ఆడుకోవలసిన తెలంగాణ ఆడపడుచులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని ఇదేనా ప్రజా పాలన అంటూ ప్రశ్నించారు.రెండు సంవత్సరాల నుండి ఆడపడుచులకు ఇస్తామన్న బతుకమ్మ చీరలను ఇంతవరకు అందించకపోవడం సిగ్గుచేటని అన్నారు.కెసిఆరే కావాలంటూ కారే మళ్లీ రావాలంటూ వర్షాన్నీ లెక్కచేయకుండా సందడి చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఆడపడుచులకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,మాజీ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,మున్సిపల్ సిరిసిల్ల వేములవాడ మాజీ చైర్పర్సన్ కళా చక్రపాణి,రామతీర్థపు మాధవి,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,బిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్,గజబింకార్ రాజన్న,పడిగల మానస, కుంభాల మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతిభాపులే మైదానంలో బిఆర్ఎస్ బతుకమ్మ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని మహాత్మజ్యోతి భాపులే మైదానంలో బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, స్థానిక ఎమ్మెల్యే గంగుల, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి-హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.



# గ్రామాల్లో కోలువుదీరిన దుర్గామాత

**సూర్య రుద్రంగి**



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన గ్రామపంచాయతీలో యువజన సంఘాలు, యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాలను సోమవారం ఘనంగా ప్రతిష్టించారు. మండల కేంద్రంలోని మహాలక్ష్మి, ఇందిరా చౌక్, అంబేద్కర్ వీధిలోని దుర్గమ్మకు యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. మొదటిరోజు అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామాలలో దుర్గామాతలను డప్పుచప్పుల్ల మధ్య ఊరేగించిన అనంతరం మండపాల్లో ప్రతిష్టించారు. గ్రామాలలో దుర్గాదేవిని నెలకొల్పి సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నాయకులు, కమిటీ సభ్యులతో పాటు మహిళలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మిత్ర యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్‌లో మిత్ర యూత్ ఆధ్వర్యంలో 21వ సంవత్సరం సందర్భంగా శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారంతొలి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించగా, మిత్ర యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.